RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18 సంచిక : 96

Vol : 18 Issue : 96

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, ఆదివారం 7 జూన్ 2026
Karimnagar, Sunday 7 June 2026

పేజీలు : 08 వెల రూ : 4-00

Pages : 08 Price : 4-00



WANTED

పీపుల్స్ డైరీ

దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు

- హనుమకొండ • కరీంనగర్
- భూపాలపల్లి • పెద్దపల్లి/రామగుండం
- జనగామ • మహబూబాబాద్
- హైదరాబాద్ • నిజామాబాద్

Cell : 9493019044
9618509859



## ఇం'ధన' వినియోగం తగ్గింపే లక్ష్యం

- సంక్షోభం వేళ మారుతున్న కేంద్రప్రభుత్వ ఆలోచనలు
- చమురు దిగుమతులపై ఆధారపడడం తగ్గించుకునే ఉపాయాలు
- ఇక ఫ్లెక్స్ ఫ్యూయెల్ బైక్స్, కార్లు..
- మార్కెట్లోకి కొత్తగా ఈ 85 పెట్రోల్..
- లీటరుపై రూ. 20 తక్కువ ధరకే..

పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : సంప్రదాయ పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇంకా ఇంధన వినియోగాన్ని తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కార్ల తయారీ కంపెనీలు కొత్త కొత్త మోడళ్లను లాంఛ్ చేస్తున్నాయి. ఒకవైపు ఎలక్ట్రిక్ వెహికిల్ మార్కెట్లో పోటీ పెరుగుతుండగా ఇప్పుడు మరో కొత్త టెక్నాలజీ వచ్చేసింది. అదే ఫ్లెక్స్ ఫ్యూయెల్ టెక్నాలజీ. ఇక్కడ 85 శాతం వరకు ఇథనాల్ బ్లెండ్ చేసిన ఫ్యూయెల్ అన్నమాట. ఇది కూడా ఇంధన వినియోగాన్ని తగ్గిస్తుంది. భారత్.. చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని ఇది గణనీయంగా తగ్గిస్తుందని కేంద్ర మంత్రులు చెబుతున్నారు.

ఇటీవల దేశంలోనే మొట్టమొదటి ఫ్లెక్స్ ఫ్యూయెల్ కారుగా పేర్కొంటున్న మారుతీ (మిగతా 2లో...)



## తెలంగాణలో ఈవీల జోరు!

- ఏడాదిలో రోడ్లపైకి 10.62 లక్షల వాహనాలు
- కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లలో సరికొత్త రికార్డు
- ప్రభుత్వ సబ్సిడీలు, ప్రోత్సాహమే కారణమా?
- ప్రతి 12 కొత్త వాహనాల్లో ఒకటి ఎలక్ట్రిక్

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థ దిశగా అడుగులు శరవేగంగా పడుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2025–26) లో రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు సరికొత్త రికార్డులను సృష్టించాయి. ఈ కాలంలో మొత్తం 91,637 ఎలక్ట్రిక్ వాహనాలు రవాణా శాఖ వద్ద నమోదయ్యాయి. ఈ ఏడాది రాష్ట్రంలో నమోదైన మొత్తం 10.62 లక్షల కొత్త వాహనాలలో ఇవి ఏకంగా 8.6 శాతం వాటాను దక్కించుకోవడం విశేషం. ఈ గణాంకాలను పరిశీలిస్తే.. తెలంగాణలో రిజిస్టర్ అయిన ప్రతి 12 కొత్త వాహనాలలో ఒకటి ఖచ్చితంగా ఎలక్ట్రిక్ వాహనమేనని స్పష్టమవుతోంది. రాష్ట్రంలో వాహనాల కొనుగోలు సామర్థ్యం, సొంత వాహనాల వాడకం విపరీతంగా పెరుగుతున్న తరుణంలోనే (మిగతా 2లో...)



## సిటీ బస్ జర్నీలో విప్లవాత్మక మార్పు!

- మెట్రో రైలు తరహాలో 'బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్'!?
- ట్రాఫికర్ లేకుండా సిటీ బస్సుల ప్రయాణం..
- రహదారులపై ప్రత్యేక కారిడార్లు
- ప్రత్యేక స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థతో రన్
- కసరత్తు చేస్తున్న తెలంగాణ సర్కార్

2వ పేజీలో..


## మరణశాసనం లిఖించిన వంటమనిషి

- అతడి తప్పిదంతోనే 21 మంది ప్రాణాలు బలి
- పోలీసుల దర్యాప్తులో నమ్మలేని నిజాలు
- హోటల్ అగ్నిప్రమాదం కేసులో నిర్లక్ష్యం వహించిన వంటవాడి అరెస్ట్
- కరెంట్ ఆపేయడంతోనే తలుపులు లాక్
- హోటల్‌కు ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్ లేదని అంగీకరించిన యజమాని

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని మాల్వియా నగర్‌లో ఉన్న 'స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్' హోటల్‌లో సంభవించిన భయంకరమైన అగ్నిప్రమాదం గురించి అందరికీ తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనలో 21 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోగా.. దీనిపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే విచారణ జరుపుతున్న ఢిల్లీ పోలీసులకు విస్తుపోయే విషయాలు తెలిశాయి. ముఖ్యంగా హోటల్‌లో ప్రధాన వంట మనిషిగా పనిచేస్తున్న కేశవ్ నేగిని చేసిన చిన్న తప్పిదం వల్లే ఈ ప్రమాదంలో అంత మంది చనిపోయారని గుర్తించారు. ఈక్రమంలోనే అతడిని అరెస్ట్ చేశారు. అయితే ఈ వంటమనిషి చేసిన తప్పిదం ఏంటి, ప్రమాదంలో మృతుల సంఖ్య ఎలా పెరిగిందో తెలుసుకుందాం...

పోలీసుల దర్యాప్తులో నిందితుడు కేశవ్ నేగి వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రమాదం జరిగిన రోజు వంటగదిలో అతడు ఎలక్ట్రిక్ స్టవ్‌ను

(మిగతా 2లో...)



## సినిమాటిక్ గారడీ..!

2వ పేజీలో..

- భూమిని దక్కించుకునేందుకు విగ్రహాలతో నాటకం
- కబ్జా కోసం దేవుడిని అడ్డుపెట్టుకుంటున్న వైనం..
- ఇలాంటి వేషాలను నమ్మేదెవరు...?
- అభాసుపాలవుతున్నా తగ్గని అక్రమార్కుడు...
- కారేపల్లిలో అర్ధరాత్రి విగ్రహాల రాజకీయం...!
- బాధితుడిపైనే ఎదురు కేసులు!
- రక్షణ కరువైందన్న బాధితుడు పచ్చిపాల భద్రయ్య

## చమురు, సహజవాయు నిక్షేపాలపై ఫోకస్

- ఒకేసారి 4 బేసిన్లలో మెగా ఆపరేషన్
- ఇంధన రంగంలో స్వయం సమృద్ధే లక్ష్యం
- ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు నడుం బిగించిన కేంద్రం
- సర్వేలు చేపట్టేందుకు అంతర్జాతీయ స్థాయి బిడ్లకు ఆహ్వానం?

2వ పేజీలో..



## అడ్డగోలు దోపిడీ..

8వ పేజీలో..

- ప్రైవేట్ స్కూళ్ల దగా, విద్యాశాఖ నిర్లక్ష్యం....
- చదువులమ్మ నీడలో కమీషన్ల కక్కుర్తి..
- 'పుస్తకాల' పేరిట పేద తల్లిదండ్రుల రక్తం తాగుతున్న వైనం!
- ఏజెన్సీ గుండెల్లో ప్రైవేట్ 'మాఫియా' శూలం..

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
ఆదివారం, 7 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 96


(మొదటి పేజీ తరువాయి)

ఈ ఈవీ విప్లవం కూడా ఊపందుకుంది. 2025-26 లో తెలంగాణ రోడ్లపైకి రికార్డు స్థాయిలో 10.62 లక్షల నూతన వాహనాలు వచ్చాయి. అంటే సగటున ప్రతిరోజూ దాదాపు 2900 కొత్త వాహనాలు రాష్ట్ర రవాణా నెట్‌వర్క్‌లో భాగమవుతున్నాయి. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ, ప్రజల తలసరి ఆదాయం, వ్యయ సామర్థ్యం పెరగడం, విస్తరిస్తున్న పారిశ్రామిక కార్యకలాపాలు, ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిసరాల్లో వ్యక్తిగత ప్రయాణ సాధనాలకు పెరిగిన డిమాండ్ ఈ భారీ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

# తెలంగాణలో ఈవీల జోరు!

గ్రేటర్ హైదరాబాద్, దాని పరిసర ఐటీ కారిడార్ పరిధిలోని జిల్లాలే ఎప్పటిలాగే వాహన రిజిస్ట్రేషన్లలో సింహభాగాన్ని ఆక్రమించాయి. హైదరాబాద్ జిల్లాలో 1,97,539 కొత్త వాహనాలతో మొదటి స్థానంలో నిలిచింది. రంగారెడ్డి జిల్లాలో 1,87,044 రిజిస్ట్రేషన్లతో తర్వాతి స్థానాన్ని దక్కించుకుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 1,75,630 నూతన వాహనాలతో మూడో స్థానంలో నిలించింది. ఈ మూడు జిల్లాల పరిధిలోనే రాష్ట్రంలోని మొత్తం కొత్త వాహన రిజిస్ట్రేషన్లలో సగానికి పైగా అంటే 50 శాతానికి పైనే నమోదు కావడం గమనార్హం.

రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించడానికి, కొనుగోలుదారులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీలు, పన్ను మినహాయింపులను సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈవీ కొనుగోలుదారులకు ఏకంగా రూ. 769.81 కోట్ల విలువైన లైఫ్‌టైమ్ టాక్స్ మినహాయింపులను



ప్రభుత్వం పొడిగించింది. ఈ భారీ ప్రోత్సాహకాలు ఈవీల ప్రారంభ కొనుగోలు వ్యయాన్ని తగ్గించి, పెట్రోల్-డీజిల్ వాహనాల నుండి బ్యాటరీ వాహనాల వైపు వేగంగా మారడానికి పౌరులను ప్రేరేపిస్తున్నాయని నిపుణులు అంటున్నారు.

# చమురు, సహజ వాయు నిక్షేపాలపై ఫోకస్

- ఒకేసారి 4 బేసిన్లలో మెగా ఆపరేషన్
- ఇంధన రంగంలో స్వయం సమృద్ధే లక్ష్యం
- ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు నడుం బిగించిన కేంద్రం
- సర్వేలు చేపట్టేందుకు అంతర్జాతీయ స్థాయి బిడ్లకు ఆహ్వానం?


పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : భారతదేశం ఇంధన రంగంలో స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దేశంలోని తూర్పు తీర ప్రాంతాల్లో నిగూఢంగా దాగి ఉన్న చమురు, సహజ వాయు (గ్యాస్) నిల్వలను వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగా మహా నది, బెంగాల్-పూర్ణియ, కావేరి, కృష్ణా-గోదావరి (కేజీ) లాంటి నాలుగు ప్రధాన బేసిన్లలో సమగ్ర సర్వేలు చేపట్టేందుకు అంతర్జాతీయ స్థాయి బిడ్లను ఆహ్వానించింది. ఇటీవల అండమాన్ సముద్రంలో భారీగా వాయు నిల్వలు లభించడంతో ఉత్సాహంగా ఉన్న అధికారులు, ఈ అన్వేషణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ మెగా సర్వే ప్రక్రియ 'మల్టీ-క్లైంట్' విధానంలో సుమారు 36 నెలల (మూడేళ్ల) పాటు సాగనుంది. ఈ మోడల్ వల్ల ప్రభుత్వానికి పైసా ఆర్థిక భారం ఉండదు. జియోఫిజికల్ కంపెనీలే తమ సొంత పెట్టుబడితో అత్యాధునిక పరిశోధన నౌకలను రంగంలోకి దించి, డేటాను సేకరిస్తాయి.

ఆ తర్వాత ఆ నాణ్యమైన భౌగోళిక సమాచారాన్ని వివిధ ఇంధన సంస్థలకు విక్రయించుకుంటాయి. దశాబ్దాల నాటి పాత సీస్మిక్ డేటాను ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతతో తిరిగి విశ్లేషించడం, అలాగే కొత్తగా 'బ్రాడ్‌బ్యాండ్ 3ఐ సీస్మిక్ సర్వేలు' నిర్వహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. దీనివల్ల భూగర్భ స్థితిగతులపై క్లియర్ పిక్చర్ వస్తుంది. ఫలితంగా, గతంలో అన్వేషణ కష్టమని వదిలేసిన ప్రాంతాల్లో కూడా కొత్తగా డ్రిల్లింగ్ చేసే వెసులుబాటు కలుగుతుంది.

శబ్ద తరంగాలతో భూగర్భ మ్యాపింగ్ ఈ అన్వేషణ కోసం వాడే అత్యాధునిక పరిశోధన నౌకలు సముద్ర ఉపరితలంపై ప్రయాణిస్తూ, తమ వెనుక ఉండే ప్రత్యేక కేబుల్స్ (స్ట్రీమర్స్) ద్వారా శక్తివంతమైన శబ్ద తరంగాలను భూగర్భంలోకి పంపుతాయి. అక్కడ ఉన్న రాతి పొరలను ఢీకొని వెనక్కి వచ్చే ప్రతిధ్వనులను (ఎకోస్) రికార్డ్ చేయడం ద్వారా భూమి అడుగున ఉన్న నిర్మాణాలను శాస్త్రవేత్తలు మ్యాపింగ్ చేస్తారు. ఈ డేటాను కంప్యూటర్లలో విశ్లేషించి చమురు, సహజ వాయువు ఎక్కడ నిల్వ ఉన్నాయో ఖచ్చితంగా గుర్తిస్తారు. దేశ ఇంధన డిమాండ్ ఏటా పెరుగుతున్న తరుణంలో, ఈ సర్వేలు సక్సెస్ అయితే విదేశీ దిగుమతుల భారం తగ్గి, దేశీయ ఉత్పత్తి పెరిగి భారతదేశ ఇంధన భద్రత మరింత బలోపేతం కానుంది.

# సిటీ బస్ జర్నీలో విప్లవాత్మక మార్పులు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో నానాటికీ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మరియు ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఎక్కడికక్కడ ఫ్లై ఓవర్ల నిర్మాణంపైన ఫోకస్ చేస్తున్న తెలంగాణా సర్కార్, మెట్రో రైలు సేవలతో పటు ట్రాఫిక్ రద్దీని తగ్గించే అనేక ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తోంది. నగరంలో సిటీ బస్సు ప్రయాణాన్ని మెట్రో రైలు తరహాలో వేగవంతం చేసే ఉద్దేశంతో 'బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్' (బీఆర్‌టీఎస్) ను ప్రవేశపెట్టేందుకు రవాణా, రోడ్లు మరియు



భవనాల శాఖలు ముమ్మర కసరత్తు ప్రారంభించాయి. తక్కువ ఖర్చుతో కూడిన ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా నగరవాసులకు ట్రాఫిక్ రహిత ప్రయాణాన్ని అందించడమే ప్రధాన లక్ష్యంగా పని చేయనున్నాయి.

బీఆర్‌టీఎస్ విధానంలో సిటీ బస్సుల కోసమే రహదారులపై ప్రత్యేక కారిడార్లు లేదా లేన్లను కేటాయిస్తారు. ఈ ప్రత్యేక మార్గాలలో కేవలం ప్రభుత్వ బస్సులను మాత్రమే అనుమతిస్తారు కాబట్టి ట్రాఫిక్ జామ్‌ల సమస్య ఉండదు. అంతేకాకుండా, ప్రయాణికులు బస్సు ఎక్కే ముందే మెట్రో స్టేషన్ల తరహాలో ప్లాట్‌ఫారమ్‌లపైనే స్మార్ట్ టికెటింగ్ పద్ధతిలో ముందస్తు టికెట్లు కొనుగోలు చేయవచ్చు.

దీనివల్ల బస్సు లోపల సమయం వృథా కాదు. బస్సుల రాకపోకల సమయంలో జాప్యం లేకుండా ఉండేందుకు కూడళ్ల వద్ద వీటికి ప్రాధాన్యతనిచ్చే ప్రత్యేక స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను కూడా అనుసంధానిస్తారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 170కి పైగా ప్రముఖ నగరాల్లో, అలాగే మన దేశంలోని అహ్మదాబాద్ జన్మార్గ్, పుణె రెయిన్‌బో నగరాలలో ఈ బీఆర్‌టీఎస్ వ్యవస్థ విజయవంతంగా నడుస్తోంది.

మెట్రోతో పోలిస్తే ఖర్చు తక్కువ.. ప్లాన్ చేస్తున్న తెలంగాణా సర్కార్ భారీ వ్యయంతో కూడుకున్న మెట్రో రైలు ప్రాజెక్టులతో పోలిస్తే దీని నిర్మాణ ఖర్చు చాలా తక్కువ. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ మరియు జీహెచ్‌ఎంసీ ఇంజినీర్లు హైదరాబాద్‌లోని ప్రధాన రహదారులు, ఫ్లైఓవర్లు మరియు ప్రస్తుత మెట్రో మార్గాలను పరిశీలిస్తూ దీని సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదికను రూపొందిస్తున్నారు. ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గి, నగరంలో వాయు కాలుష్యం కూడా గణనీయంగా తగ్గుతుందని నిపుణులు భావిస్తున్నారు.

# సినిమాటిక్ గారడీ...!

- భూమిని దక్కించుకునేందుకు విగ్రహాలతో నాటకం
- కబ్జా కోసం దేవుడిని అడ్డుపెట్టుకుంటున్న వైనం..
- ఇలాంటి వేషాలను నమ్మేదెవరు...?
- అభాసుపాలవుతున్నా తగ్గని అక్రమార్కుడు...
- కారేపల్లిలో అర్ధరాత్రి విగ్రహాల రాజకీయం...!
- బాధితుడిపైనే ఎదురు కేసులు!
- రక్షణ కరువైందన్న బాధితుడు పచ్చిపాల భద్రయ్య

పీపుల్స్‌డైరీ-కారేపల్లి : రాత్రికిరాత్రే విగ్రహాలు ఏర్పాటు చేసి విలన్లు గ్రామస్తులను నమ్మించి నాటకీయంగా తాము అనుకున్నది సాధించుకోవడం అనేక పాత సినిమాల్లో చూశాం... అచ్చం అలాంటి ట్రిక్‌నే ప్లే చేస్తూ ఓ అక్రమార్కుడు అమాయకుడి భూమిని కాజేసేందుకు రాత్రికి రాత్రే దేవుడి విగ్రహం ఏర్పాటుచేసి నాటకాలాడుతున్న ఘటన సంచలనంగా మారింది. ఇటీవలే దేవుడి ఫ్లెక్సీ ఏర్పాటుచేసి భూమిని కాజేసేందుకు పన్నాగం పన్నిన అక్రమార్కుడు ప్రస్తుతం ఏకంగా విగ్రహాన్ని పెట్టి ఏదో సాధించాలని చూసి అభాసుపాలవుతున్నా వెనక్కి తగ్గడం లేదు.

కలికాలంలో అక్రమార్కుల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. భూ కబ్జాల కోసం మనుషులను బెదిరించడం చూశాం.. కానీ, ఏకంగా దేవుడినే అడ్డుపెట్టుకుని పేదవాడి భూమిని కాజేసేందుకు ఒక అక్రమార్కుడు సాగించిన 'ఆధ్యాత్మిక' నాటకం ఇప్పుడు ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో తీవ్ర సంచలనంగా మారింది. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో వెలుగుచూసిన ఈ ఘోరం స్థానికంగా పెను దుమారం రేపుతోంది.



### అర్ధరాత్రి హైడ్రామా.. దేవుడితో 'కబ్జా' ఆట!

గ్రామానికి చెందిన పచ్చిపాల భద్రయ్య అనే నిరుపేద భూమిని ఎలాగైనా కాజేయాలనే దుర్బుద్ధితో కబ్జాదారుడు సరికొత్త ఎత్తుగడ వేశాడు. రాత్రికి రాత్రే సదరు భూమిలోకి చొరబడి దేవుడి విగ్రహాలు ప్రతిష్టించడం, తెల్లారేసరికి వాటిని తానే ధ్వంసం చేసి, ఆ నెపం బాధితులపైనే నెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడు. మొన్న అర్ధరాత్రి సేవాలాల్ మహారాజ్ పోస్టర్ వేసిన కబ్జాదారుడు.. నిన్న ఏకంగా కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని తెచ్చి రాత్రికి రాత్రే అక్కడ గుడిలా కట్టేసి పూజలు నిర్వహించాడు. తన సొంత సామాజిక వర్గం ఆరాధ్యదైవమైన సేవాలాల్‌ను కూడా భూ వివాదంలోకి లాగి, స్వార్థానికి వాడుకోవడంపై స్వయంగా ఆ వర్గ ప్రజలే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### హిందూ ధర్మాన్ని కించపరుస్తున్నారు: స్థానికుల ఆగ్రహం

ఎంతో పవిత్రంగా భావించి పూజించే దైవ విగ్రహాలను, తన స్వలాభం కోసం.. ఒక పేదోడి భూమిని సొంతం చేసుకోవడం కోసం వీధిపాలు చేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇది ముమ్మాటికీ హిందూ ధర్మాన్ని కించపరచడమేనని ధ్వజమెత్తుతున్నారు.

"భూమి కోసం దేవుడిని వాడుకోవడం, మళ్లీ విగ్రహాలను అభాసుపాలు చేయడం అత్యంత హేయమైన చర్య. ఇంత జరుగుతున్నా రాజకీయ నాయకులు, అధికారులు నోరు మెదపకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటి?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### ప్రాణభయంలో బాధితుడి కుటుంబం.. 'న్యాయం' ఎక్కడ?

"భూమిని కాపాడుకోవాలని చూస్తే మా ప్రాణాలు తీస్తారేమో అని భయంగా ఉంది" అంటూ బాధితుడు పచ్చిపాల భద్రయ్య కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. తప్పు చేసిన కబ్జాదారుడిని వదిలేసి, తమపైనే ఎదురు కేసులు బనాయించడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్పు తెస్తామన్న ఈ ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందా? లేక అక్రమార్కుల చేతిలో తమ భూమి బలైపోవాల్సిందేనా?



అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

ఈ ఉదంతం కారేపల్లి మండలంలో తీవ్ర రాజకీయ పరిణామాలకు దారితీస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, బాధితుడు భద్రయ్య కుటుంబానికి రక్షణ కల్పించి, దేవుడి పేరిట కబ్జాలకు పాల్పడుతున్న సదరు అక్రమార్కుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వ్యక్తమవుతోంది.

# ఇం'ధన' వినియోగం తగ్గింపే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సుజుకీ ఫ్లెక్స్ ఫ్యూయెల్ వ్యాగన్ ఆర్ లాంఛ్ చేసిన సంగతి తెలిసిందే. ఇక్కడ 15 శాతం పెట్రోల్.. 85 శాతం ఇథనాల్ మిశ్రమంతో పనిచేస్తుంది. తద్వారా పెట్రోల్ ఖర్చు ఆదా అవుతుంది. మారుతీ సుజుకీ ఫ్లెక్స్ ఫ్యూయెల్ కార్లను లాంఛ్ చేయకముందే.. ద్విచక్రవాహన తయారీ దారు హీరో మోటోకార్ప్ ఫ్లెక్స్ ఫ్యూయెల్ ఇంజిన్ కలిగిన మోటార్ సైకిళ్లను కూడా విడుదల చేసింది.

ఫ్లెక్స్ ఫ్యూయెల్‌కు సపోర్ట్ చేసే విధంగా స్ప్లెండర్ ప్లస్, హెచ్‌ఎఫ్ డీలక్స్‌ను భారత మార్కెట్లోకి తీసుకొచ్చింది. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, హర్దీప్ సింగ్ పురీ వీటిని ఆవిష్కరించారు. వీటి ధరలు వరుసగా రూ. 82,810; రూ. 72,792 గా ఉన్నాయి. ఇవి ఎక్స్ షోరూం రేట్లు. ఆన్ రోడ్ ప్రైస్ కాస్త ఎక్కువగా ఉంటుంది. ఇ85 అంటే.. పెట్రోల్‌లో 85 శాతం ఇథనాల్ కలుపుతారు. ఇప్పటికే ఇ20 ఫ్యూయెల్ పెట్రోల్ బంకుల్లో ఉండగా.. ఇప్పుడు ఫ్లెక్స్ ఫ్యూయెల్ వాహనాల కోసం మన దేశం ఇ85 ఇంధనాన్ని ఆవిష్కరించింది.

### సాధారణ పెట్రోల్ కంటే లీటరుపైన రూ. 20 తక్కువకే

ఈ ఇ-85 ఫ్యూయెల్ అందుబాటులో ఉండటం విశేషం. అంటే ఇథనాల్ వెహికిల్స్‌కు మారితే ఇంధన ఖర్చు భారీగా తగ్గుతుందన్నమాట. వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ డే సందర్భంగా శుక్రవారం రోజు ఇండియన్ ఆయిల్ విక్రయ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో చమురు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ఈ కొత్త ఇంధనాన్ని విపణిలోకి విడుదల చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 48 పెట్రోల్ బంకుల్లో తొలి విడతగా దీనిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఏడాది చివరి నాటికి 500 పెట్రోల్ బంకులు.. 2027 డిసెంబర్ నాటికి 5 వేల బంకుల్లో ఈ కొత్త ఇంధనాన్ని తీసుకొస్తామని చెప్పారు. పెట్రోల్‌లో 20-100 శాతం వరకు ఇథనాల్ కలిపినా.. పనిచేసే ఇంజిన్ల కోసమే ఈ కొత్త ఇంధనం వాడాల్సి ఉంటుంది.

# మరణశాసనం లిఖించిన వంటమనిషి

(మొదటి పేజీ తరువాయి)

ఆన్ చేయగానే అది ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలిపోయింది. దాంతో కిచెన్ అంతా మంటలు వ్యాపిం చాయి. ఆ సమయంలో తీవ్ర భయాందోళనకు గురైన కేశవ్.. మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించా ల్సింది పోయి, తన ప్రాణా లను రక్షించుకునేం దుకు హోటల్లోని మెయిన్ పవర్ సప్లైను పూర్తిగా ఆపివేశాడు. ఆ తర్వాత వెంటనే హోటల్ నుంచి బయటకు పరుగులు తీశాడు.

అయితే అతడు చేసిన ఈ ఒక్క పొరపాటే హోటల్‌లో ఉన్న మిగతా వారికి మరణశాసనంగా మారింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో హోటల్‌లోని సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ తలుపులు, ఇతర పరికరాలు పూర్తిగా పనిచేయడం ఆగిపోయాయి. ఫలితంగా గదుల్లో ఉన్న కస్టమర్లు బయటకు రాలేక, తలుపులు తెరుచుకోక లోపలే చిక్కుకుపోయారు. ఈ క్రమంలోనే హోటల్ బాత్రూమ్ తలుపులు లాక్ అయిపోవడంతో.. లోపల ఉన్న ఒక విదేశీ జంట ఊపిరాడక అక్కడికక్కడే మరణించినట్లు పోలీసు వర్గాలు నిర్ధారించాయి. ప్రస్తుతం కేశవ్‌తో పాటు హోటల్‌కు చెందిన మరికొంతమంది సిబ్బందిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేవలం వంటవాడి నిర్లక్ష్యమే కాకుండా హోటల్ యాజమాన్యం కూడా నిబంధనలను బేఖాతరు చేస్తూ పలు భద్రతా ఉల్లంఘనలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. హోటల్ భవనానికి సంబంధించిన కిటికీలు, గ్లాస్ ప్యానెల్స్ అన్నీ పూర్తిగా మూసివేయడం వల్ల, లోపల పుట్టిన దట్టమైన పొగ బయటకు వెళ్లే మార్గం లేక గదులన్నింటికీ వ్యాపించింది. కస్టమర్లకు కనీసం తప్పించుకునే దారి కూడా లేకపోవడంతో పొగ పీల్చి ఎక్కువ మంది మరణించారు.

# నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రభుత్వ పాఠశాల పునప్రారంభం లోపు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి




**ఖమ్మం, జూన్ 06 (పీపుల్స్ డైరీ) :** నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీట్ పరీక్ష నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల పున:ప్రారంభం కు యూనిఫామ్స్ తయారీ, వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడారు. పరీక్ష కేంద్రంలో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌళిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డిఈఓ చైతన్యజైనీ, డిఎంహెచ్ఓ రామారావు, ఆర్టీసీ డీఎం, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ఈసెట్ స్టేట్ 4వ ర్యాంకర్ మనోజ్ఞకు ఘన సన్మానం

**వరంగల్ జూన్ 6 (పీపుల్స్‌డైరీ) :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఈసెట్ ఫలితాలలో స్టేట్ 4వ ర్యాంక్ సాధించిన వరంగల్ నగరంలో గల రంగశాయిపేట ప్రాంతానికి చెందిన కుసుమ రాజసమయ్య-కవిత ద్వితీయ కుమార్తె అయినటువంటి కుసుమ మనోజ్ఞను కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జక్కం దామోదర్, వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొలిశెట్టి కమలాకర్ హాజరై కుసుమ మనోజ్ఞను శాలువతో సన్మానించి స్వీట్ అందించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన దామోదర్ కమలాకర్ మాట్లాడుతూ ముందు ముందు ఇలాగే కష్టపడి మంచి ఫలితాలను సాధించి అభివృద్ధిలో కి రావాలని వారు కోరారు. సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టానికి తగిన ఫలితాన్ని సాధించినటువంటి కుసుమ మనోజ్ఞ భవిష్యత్తులో ఇంకా మంచిగా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కుసుమ మనోజ్ఞ నివాసానికి సేవా సమితి సభ్యులు చేరుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి శ్రీనివాస్ మిత్ర పరపతి సంఘం అధ్యక్షులు చిగిరి కుమారస్వామి కౌటం రమేష్ బూర సంతోష్ కుమార్ కేదాసి రాజేష్ పూల మల్లికార్జున్ కోకా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# అంతర్జాతీయ మార్కెట్ ప్రారంభోత్సవానికి తరలిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ

- **కోహెడలో అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవానికి తరలిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ**





**జమ్మికుంట జూన్ 06పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో కోహెడలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మార్కెట్ కమిటీ ప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు బయలుదేరారు. రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన రంగాల అభివృద్ధికి దోహదపడేలా సుమారు రూ.500 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేకంగా పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులు పండించే పండ్లకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, నిల్వ, రవాణా, ఎగుమతి సౌకర్యాలను ఒకే వేదికపై అందుబా టులోకి తీసుకురావడం ఈ మార్కెట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ అధికారులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు హాజరయ్యారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జింక లావణ్య తన జన్మదిన సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలు, రోగులకు అన్నదానం



**కరీంనగర్. జూన్ 06 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జింక లావణ్య. జన్మదిన సందర్భంగా నిరుపేదలకు రోగులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ అంకుశ్ వాలి, జిల్లా మహిళా కార్యదర్శి ఇష్రత్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఏగుర్ల రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జింక లావణ్య మాట్లాడుతూ, జన్మదిన వేడుకల పేరుతో అధికంగా డబ్బు ఖర్చు చేయకుండా, తమకు తోచినంత మేర సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆకలితో ఉన్న పేదల కడుపు నింపడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. ఆకలితో ఉన్న పేదలకు అన్నదానం చేయడం ద్వారా వారికి కొంత ఉపశమనం కలిగించవచ్చని తెలిపారు. పేద ప్రజల ఆశీర్వాదాలే తనకు జన్మదిన కానుకగా భావిస్తున్నానని జింక లావణ్య పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ ప్రత్యేక సందర్భాలను సామాజిక సేవకు అంకితం చేస్తే సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా పలువురు నిరుపేదలకు భోజనం అందించి మానవత్వాన్ని చాటారని పార్టీ నాయకులు అభినందించారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించటమే ప్రభుత్వం లక్ష్యం



## ఎమ్మెల్యే జీఎస్సార్..

**రేగొండ ( గోరికొత్తపల్లి ) జూన్ 6 పీపుల్స్ డైరీ :** అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్మమని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం గోరి కొత్తపల్లి మండలం విజయ్య పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం గ్రామాల సమస్యలను గుర్తించి, మౌలిక సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించడం అని తెలిపారు. అలాగే పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు సంక్షేమ పథకాలు సహా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయో లేదో గ్రామస్థులు పరిశీలించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచే సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## చిన్నకోడెపాక -- ప్రగతి సింగారం బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్...

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పరకాల డిపోకు చెందిన ఆర్.టి.సి బస్సును చిన్నకోడెపాక నుండి ప్రగతి సింగారం వయా కొప్పుల, వసంతపూర్ మీదుగా నడిచే కొత్త బస్సు సర్వీసును డిపో మేనేజర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే బస్ లో కొంత దూరం టికెట్ తీసుకొని ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. చిన్నకోడెపాక, కొప్పుల, వసంతపూర్, ప్రగతి సింగారం గ్రామాల ప్రజలు చాలా కాలంగా బస్సు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నారని, వారి విజ్ఞప్తి మేరకు ఈ బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ బస్సు సర్వీసు ప్రారంభం ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు మరియు సాధారణ ప్రయాణికులకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్లు, తాగునీరు, విద్యుత్‌తో పాటు రవాణా సదుపాయాలు కూడా కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం ంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, ఆర్.టి.సి అధికారులు, స్థానిక ప్రజాప్ర తినిధులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చెరువు మట్టి ప్రజల నోరు కొట్టి...లక్షలు ఘడిస్తున్న ఇటుక బట్టీలు

- **ఆగని మట్టి దందా...అధికారుల పట్టింపేది..**
- **నాయకుల అండదండలతో యథేచ్ఛగా రవాణా అని స్థానికుల ఆరోపణ.**
- **రాత్రి వేళల్లో యాథేచ్ఛగా రవాణా.**

**రేగొండ జూన్ 06 పీపుల్స్ డైరీ :** రేగొండ మండలంలోని దమ్మన్నపేట, చెన్నపూర్ గ్రామల చెరువు లో ఉన్న నల్ల మట్టినీ కొంత మంది అక్రమార్కులు ధనర్జానే ధ్యేయంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. చెరువు లో ఉన్న సారవంతమైన మట్టిని ఇటుకల వ్యాపారులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు చెరువు మట్టిని రాత్రికి రాత్రే బారి టిప్పర్లతో, ట్రాక్టర్లతో మట్టిని తోలుతున్నారు. ప్రతి రోజు కొన్ని వందల ట్రాక్టర్ల మట్టిని రాత్రికి రాత్రే తరలిస్తున్నారు. జలవనరుల శాఖ, రెవిన్యూ శాఖ అనుమతి లేకుండానే మట్టిని తరలిస్తున్నారు. దమ్మన్న పేట గ్రామానికి అనుకోని ఉన్న శనికుంట చెరువు లో ఉన్న సారవంతమైన మట్టిని మాఫియా తోడేస్తున్న అధికార యంత్రంగం తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడంపై విమర్శలు వస్తున్నాయి. దందా అంత అధికారుల కనుసన్నలో జరుగుతుందనే అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి, పగలు యదేచ్ఛగా తవ్వకాలు మట్టి తవ్వకాలు తరలింపు అంతా రాత్రి పగలు అనే తేడా లేకుండా చేపడుతున్నారు. .ఆయా గ్రామాల చెరువు నుంచి ఇటుక బట్టీలకు మట్టిని తరలించి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. తమ ప్రాంతంలోని సహజ వనరులైన సారవంతమైన చెరువు మట్టిని మా పంట పొలాలలో తోలుకోకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం సంబంధిత గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## ప్రభుత్వ ఆదాయానికి గండి

అధికారుల అలసత్వంతో చెరువు మట్టి మాఫియా దర్జాగా పెట్రోగిపోతున్నారు. చెరువు నల్లమట్టిని తరలిస్తూ కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. చెరువు మట్టి తవ్వేందుకు జలవనరుల శాఖ రెవిన్యూ శాఖ అనుమతి తప్పనిసరి చెరువు మట్టి తరలింపునకు శాఖల అనుమతులు తీసుకోవాలి, ఇవేమి లేకుండా ప్రభుత్వ ఆదాయాన్ని గండికొడుతూ జలవనరుల శాఖ, రెవిన్యూ అధికారులకు మామూళ్లు ముట్టచెబు తున్నారనే విమర్శలు ఉన్నాయి. చెరువు మట్టి తరలించే క్రమంలో అడ్డుకోవాలని చూస్తే వారిపై దాడులకు కూడా వెనకాడరనేది స్థానికుల ఆరోపణ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చెరువు మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

కరువుతో పంటలు పండక, వేసిన పంటలు వెండి పోతూ ఉన్నాయని, పనులేమీ లేక ఖాళీగా ఉంటున్నామని ప్రభుత్వ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు మట్టి పూడికతీత చేపట్టినట్టయితే మనుషులకు, ట్రాక్టర్లకు పని దొరుకుతుందని ఆ విధంగా ఆలోచించకుండా కొంతమంది స్వార్థపరులు ధనార్జనే ధ్యేయంగా ఎక్కడో జిల్లా అవతలో ఉన్న ఇటుక బట్టీలతో కాంట్రాక్టులు కుదుర్చుకొని మట్టి తోలి డబ్బులు గడించుకుంటున్నారు. ఇలాంటి అవినీతిపరులు ఆగడాలని వెంటనే ఆపేయాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం

## మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత

**ఏటూరునాగారం జూన్ 6 (పీపుల్స్ డైరీ) :** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ 4వ వార్డులో తాగునీటి ఇబ్బందులు తలెత్తిన విషయం వార్డు నెంబర్ ఎంపెల్లి రాజు తెలపగా వెంటనే సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు తక్షణమే స్పందించారు. వార్డు ప్రజల నీటి సమస్యను తీర్చేందుకు శనివారం స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకుని, కొబ్బరికాయలు కొట్టి చేతిపంపు పునరుద్ధరణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చూడటమే తమ మొదటి ప్రాధాన్యతని, వార్డులో నీటి సమస్య త్వరలోనే పూర్తిగా తొలిగిపోతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పి ఎ సి



ఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, తాడూరి రఘు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వావిలాల ముత్తయ్య, మాజీ వార్డ్ మెంబర్ దేపాక మల్లమ్మ, దేపాక శ్రీరామ్, వావిలాల రామ్ నర్సయ్య, వావిలాల కిషోర్, కొండాయి చిన్ని, నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్.ఎం.ఎం.ఎస్ కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని



**ఇల్లందకుంట. జూన్ 06 పీపుల్స్ డైరీ :** ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ స్కూల్లో ఎనిమిదవ తరగతి పూర్తి చేసిన వి. వేదశ్రీ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ ( ఎన్.ఎం.ఎం.ఎస్ ) కు ఎంపికైందని స్కూల్ ప్రిన్సిపాల్ డి. అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం నవంబర్ లో జరిగిన పరీక్షలో అత్యున్నత మార్కులతో మంచి ప్రతిభ కనబరిచి ఈ స్కాలర్ షిప్ కు వేదశ్రీ అర్హత సాధించిదన్నారు శుక్రవారం నాడు ప్రకటించిన ఫలితాల జాబితాలో వేదశ్రీ పేరుందని, ఆమెకు 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం నెలకు వేయి రూపాయల చొప్పున 12 వేల రూపాయల స్కాలర్ షిప్ లభిస్తుందన్నారు. ఈ విజయం సాధించడం పట్ల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వేదశ్రీ ని అభినందించారు. జాతీయస్థాయి స్కాలర్ షిప్ కు మోడల్ స్కూల్ విద్యార్థిని వేదశ్రీ ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# విత్తనాల దుకాణాల ఆకస్మిక తనిఖీ



**రేగొండ జూన్ 06 పీపుల్స్ డైరీ :** రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం పలువిత్తనాలు, ఎరువుల దుకాణాలను, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, తహసీల్దార్ శ్వేతా రావు, ఎస్సై సుధాకర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. దుకాణాల్లో నిల్వ ఉంచిన విత్తనాల బిల్లులు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డును తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. అధికారిక లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద నుంచే రైతులు విత్తనాలు, ఎరువులను రైతులు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. డీలర్లు రైతులకు తప్పనిసరిగా బిల్ ఇవ్వాలని, ఆ బిల్‌పై లాట్ నంబర్ కూడా తప్పకుండా పేర్కొనాలని తెలిపారు. సరైన లేబులింగ్, ప్యాకేజింగ్ ,లాట్ నంబర్ ఉన్న విత్తనాలనే అమ్మాలని పేర్కొన్నారు. ప్రతి రైతు లైసెన్స్ కలిగిన దుకాణాల్లో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు కొనుగోలు చేయాలనీ అవగాహన కల్పిస్తున్నారు. డీలర్ల వద్దకు వచ్చే రైతులకు లింక్ ప్రోడక్ట్ ఇతర వస్తువులు కొనుగోలు చేయాలనీ ఒత్తిడి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు, నాశిరకం ఎరువులు అమ్మకూడదన్నారు. ఎమ్మార్పి ధరలకే అమ్మకాలు జరపాలని తెలిపారు.

# భరోసా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం



**మెడ్చల్, జూన్ 6(పీపుల్స్ డైరీ) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మేడ్చల్ భరోసా కేంద్రం ఆధ్వర్యంలో మేడ్చల్ సదరన్ భవన్‌లో తెలంగాణ సబ్‌స్టేషన్ అత్వెల్లి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లల భద్రతకు సంబంధించిన వివిధ చట్టాలు మరియు సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోక్సో చట్టం, అత్యాచార నిరోధక చట్టాలు, లింగ వివక్ష, పితృస్వామ్య భావజాలం, లింగ సమానత్వం, సెక్సిజం, మానవ అక్రమ రవాణా, కార్మిక అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, ఈవ్ టీజింగ్, అవయవాల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ అంశాలపై వివరించారు. అదేవిధంగా సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించి, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అత్యవసర సహాయ సేవలు, మహిళల హెల్ప్‌లైన్ నంబర్లు 1091, 181, బాలల హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 సేవల గురించి కూడా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సమన్వయకర్త కళ్యాణి, లీగల్ కౌన్సిలర్ రోజా, అఖిల, బి.మౌనిక, సమీనా, డి.మౌనిక పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకొని తమ హక్కులను కాపాడుకోవాలని వారు సూచించారు.

# కాలుష్య నిర్మూలనకు అవగాహన ర్యాలీ



**మేడ్చల్ జూన్ 06(పీపుల్స్ డైరీ) :** కూకట్ పల్లి సమతా నగర్ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ఏర్పడుతున్న పర్యావరణ కాలుష్యంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ ర్యాలీలో రిషి యూబీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థినులు ప్లాస్టిక్ వ్యర్థాల దుష్ప్రభావాలు, పర్యావరణ పరిరక్షణ అవసరం, పరిశుభ్రమైన పరిసరాల నిర్వహణ ప్రాముఖ్యత, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్ ప్రాంతీయ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు. సుమారు 100 మంది విద్యార్థినులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పర్యావరణ ఇంజనీర్ బి. రాజేందర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ మరియు ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
శనివారం, 4 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 96


## సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ



**ఆర్మూర్, జూన్ , 06(పీపుల్స్ డైరీ) :** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంత ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు సక్రమంగా అందజేయాలని మరియు చిన్న పిల్లలకు పుట్టిన వెంటనే టీకాలను సకాలంలో అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు.,ఆసుపత్రిలోని అన్ని వార్డులను,ల్యాబ్ లను,మందుల పంపిణీ కేంద్రాన్ని,హెచ్ఐవి,ఐ సి టి సి కేంద్రాన్ని,ట్రూ నాట్ టి బి,పరీక్షా కేంద్రాన్ని మరియు ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించడం జరిగింది,ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సిబ్బంది అందరూ సకాలంలో డ్యూటీకి హాజరు కావాలని ఆదేశించారు. మద్దుమ్ నగర్ లోని అంగన్వాడి సెంటర్లో చిన్న పిల్లలకి ఇచ్చే టీకా కేంద్రాన్ని కూడా ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేడంగారు పుట్టిన ప్రతి శిశువు నుండి 16 సంవత్సరాల వరకు పిల్లలకు వారి వయసు వారిగా ఇవ్వాల్సిన డోసులను సక్రమంగా అందజేయాలని ఆదేశించారు. ఒక రోజు ముందు డ్యూ లిస్ట్ ని తయారు చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రంలో =మీా ఐతీ. అమృత్ రామ్ రెడ్డి, ఐతీ. సతీష్, ఐతీ.ప్రవీణ్,లాబ్ టెక్నిషియన్స్, సాయి సబ్ యూనిట్ అధికారి,శేఖర్ ఆరోగ్య అధికారి, ఆరోగ్యకార్యకర్తలు,శ్యామల,సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ జాడి రాంబాబుకు పూర్వ విద్యార్థుల ఘన సన్మానం



**ఏటూరు నాగారం జూన్ 6 (పీపుల్స్ డైరీ) :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ ప్రజలకు సేవలందిస్తున్న జాడి రాంబాబును ఆయనతో కలిసి చదువుకున్న 2003-2004 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏటూరు నాగారం మండల కేంద్రంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని పొందుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జాడి రాంబాబు సేవలను అభినందించారు. గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి ప్రజలకు మరింత చేరువ కావాలని, సమాజ సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్నేహితులు, సహచర విద్యార్థులతో కలిసి జరిగిన ఈ సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. జాడి రాంబాబుతో తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. సన్మానానికి స్పందించిన జాడి రాంబాబు, తనపై చూపిన అభిమానానికి పూర్వ విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2003-2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభలు


1, 13, 16, 17వ వార్డుల్లో సమస్యలపై ప్రజలతో చర్చించిన చైర్‌పర్సన్



**హుజురాబాద్, జూన్ 6 (పీపుల్స్ డైరీ) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు పట్టణంలోని 1, 13, 16, 17వ వార్డుల్లో నిర్వహించిన వార్డు సభలకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యలను సంబంధిత వార్డు అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందాలని కోరారు. పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, వార్డు కౌన్సిలర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమ్య, ఐసీడీఎస్ సిబ్బంది సుగుణ, ప్రతిభ, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను గ్రామాల్లోకి తీసుకెళ్లాలి



**హుజురాబాద్ జూన్ 6: (పీపుల్స్ డైరీ) :** ఆల్ ఇండియా అంబేద్కర్ యోజన సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మాడుగుల ఓదెలు అంబేద్కర్ వాదులకు పలు సూచనలు చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాల అవసరాన్ని గ్రామ స్థాయిలో ప్రజలకు, ముఖ్యంగా యువతకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. యువత ఉన్నత విద్యను అభ్యసించి, ప్రభుత్వ మరియు ఇతర ఉన్నత ఉద్యోగాల వైపు అడుగులు వేయాలని సూచించారు. అలాగే ఓటు హక్కు ప్రాధాన్యత, రాజ్యాధికారం, రాజ్యాంగ హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఐక్యత, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ హక్కుల సాధన కోసం చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని మాడుగుల ఓదెల్ పిలుపునిచ్చారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా
- మన కాలనీ - మన భద్రత - మన - బాధ్యత
- సీసీ కెమెరాల ఏర్పాటు వలన నేరాల నియంత్రణ కట్టడి చేయవచ్చు
- సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండవలెను
- పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య,

**ఆర్మూర్, జూన్,06 (పీపుల్స్ డైరీ):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆర్మూర్ లో శనివారం నాడు సాయి గార్డన్స్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్., ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్., మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ , నేరాలు జరిగిన సందర్భాలలో నిందితుల ఆచూకి తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , సైబర్ నేరగాళ్ల




నుండి ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వారికి సంబంధించిన సమాచారం ఇవ్వకుండా సంబంధిత విలేజ్ పోలీస్ ఆఫీసర్ సంబంధించిన అధికారికి సంప్రదించగలరు. లేదా వారికి విలేజ్ పోలీసు ఆఫీసర్ నంబర్ అయిన ఇవ్వగలరు. మత్తు పదార్థాలు , దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని , ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సమాయత్తంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి శ్రీ వెంకటేశ్వర రెడ్డి, ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యానా రాయణ గౌడ్ , ఆర్మూర్ మున్సిపాలిటీ చైర్మన్ గోనెలహరి , వైస్ చైర్మన్ కాట్పల్లి వెంకటరెడ్డి , అగ్రి కల్చర్ అధికారి రామకృష్ణ హాజరైనారు

## అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం

మండల కాంగ్రెస్ నాయకులు

**ఏటూరు నాగారం జూన్6 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని రాంనగర్ బ్రిడ్జి టిఆర్ఎస్ హయాంలోని నిర్మాణం చేపట్టారని, కానీ ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, బిఆర్ఎస్ నాయకులు నిర్మాణంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాన్ని శనివారం అదే బ్రిడ్జి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బ్రిడ్జి నిర్మాణంపై బిఆర్ఎస్ నాయకులు బురదజల్లే రాజకీయాలు మానుకోవాలనీ, అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల సమస్య పరిష్కారమైతే బిఆర్ఎస్‌కు ఎందుకింత బాధ అని ప్రశ్నించారు. మంత్రి సీతక్క చొరవతో పూర్తవుతున్న పనులపై అసత్య ప్రచారం. నాణ్యతతో సాగుతున్న బ్రిడ్జి పనులపై నిరాధార ఆరోపణలు. ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే బిఆర్ఎస్ లక్ష్యమా, పెండింగ్ సమస్యకు పరిష్కారం చూపితే విమర్శలు చేయడం విడ్డూరం. అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ రాజకీయమా. బ్రిడ్జి పనులపై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం,కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ప్రతిపక్ష నాయకుల మాటలు. వాస్తవాలు ఒకటైతే బిఆర్ఎస్ ప్రచారం మరోటి ప్రజల సౌకర్యం కోసం నిర్మాణం-రాజకీయాల కోసం విమర్శలు. నాణ్యతపై సందేహాలు కాదు, అభివృద్ధిపై అసూయే కారణం. సమస్య పరిష్కారమైతే ప్రశంసలు కాదు, విమర్శలా. బ్రిడ్జి నిర్మాణంలో పారదర్శకత ఉన్నా తప్పుడు ప్రచారం ఎందుకు అని ప్రశ్నించారు. అభివృద్ధి పనులపై విష ప్రచారం తగదు ప్రజలకు మేలు చేస్తే ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదు. గతంలో నిర్లక్ష్యం. ఇప్పుడు విమర్శలు-టీఆర్ఎస్ ద్వంద్వ వైఖరి, ప్రజల కోసం చేస్తున్న పనులను రాజకీయ రంగు పులమొద్దు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, పి ఎ సి ఎస్సైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య లు మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం, రాంనగర్, కోయగూడా ఎల్లాపూర్, లంబాడితండ, కమలాపురం గ్రామ ప్రజలకు, గోదావరి వరద ముంపు తో వాహనదారులకు ఎంతో కాలంగా ఇబ్బందులు కలిగిస్తున్న బ్రిడ్జి సమస్యను రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో పరిష్కరించి నిర్మాణ పనులు చేపట్టించారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుండటాన్ని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రామన్నగూడెం -రాంనగర్ గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు సంబంధిత అధికారుల పర్యవేక్షణలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనసాగుతున్నప్పటికీ, పనుల్లో నాణ్యత లేదంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రవాణా సౌకర్యాల



మెరుగుదల కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించి పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను అభినందించాల్సిన ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. బ్రిడ్జి నిర్మాణంలో ఉపయోగిస్తున్న మట్టి పనులు పై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, పనులు నాణ్యతతో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను గుర్తించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, రామన్నగూడెం సర్పంచ్ గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కి, గ్రామ కమిటీ అధ్యక్షులు గార మహేష్, గాదె జయరాజు, పెద్దన్న, పి గోపాల్, కే శ్రీను, గోపాల్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా పాలన ప్రధాన లక్ష్యం




సర్పంచ్ జాడి రాంబాబు

**ఏటూరు నాగారం జూన్ 6 (పీపుల్స్ డైరీ) :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీలో మండల అధికారులతో కలిసి గ్రామ సభ బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కన్నాయిగూడెం మండలంలో99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీలో మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు మండల అధికారులతో కలిసి గ్రామ సభ బుట్టాయిగూడెంలో సర్పంచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాడి రాంబాబు మాట్లాడుతూ ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుట్టా యిగూడెం గ్రామ పంచాయతీలో అన్ని డిపార్ట్మెంట్స్ అన్ని రంగాలలో అభివృద్దే ధ్యేయంగా మంత్రివర్యులు సీతక్క చొరవతో అన్ని శాఖలో బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ ముందుకు వెళ్తుంది. అన్నారు. మహిళ సమాఖ్య భవనం, అంగన్వాడీ భవనాలు రోడ్స్, బుట్టాయిగూడెనికి కేటాయించడం జరిగింది. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా ధర్బార్ 99 రోజుల ప్రజా పాలనా నేరుగా అధికారులను ప్రజల దగ్గరకు పంపించి ప్రజల సమస్యను తెలుసుకోవడం ప్రభుత్వం మంచి కార్యక్రమం పెట్టడం చాలా మంచి కార్యక్రమం అని ప్రభుత్వనికి, మంత్రివర్యులు సీతక్కకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. అంగన్వాడీ మరియు బడి బాట ర్యాలీ తీయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ లబ్ధిదారులకు అందించే పోషకహారాలను మరింత నాణ్యమైన పోషకహారం పెట్టలని ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుంది, క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలి మంత్రివర్యులు సీతక్క (డిడబ్ల్యు ఓ)లతో వీడియో కాన్ఫిరెన్స్ సమీక్షలు చేస్తున్నారని అన్నారు. అలాగే 05 సంవత్సరాలు నిండిన చిన్నారులు ప్రతి ఒక్కరు బడి బాట పట్టేలా తల్లితండ్రులు చూడాలి విద్యా పట్ల ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రేద్దతో ఒక శిత్తశుద్ధితో విద్యపై విద్యార్థుల చదువుకై అన్ని రకలుగా ప్రభుత్వం సకరిస్తుంది అని 5 సం"నిండిన ప్రతి ఒక్క చిన్నారులను బడికి పంపాలని బుట్టాయిగూడెం లో ర్యాలీ తియ్యడం జరిగింది. ఈ కార్యక్రమం మండల స్పెషల్ అధికారి వెంకట్ నాయకులు, డిప్యూటీ తహసీల్దార్, ఏపీవో పాఠశాల హెచ్ఎం, ఏఈఓ కళ్యాణి, సూపెర్వేజర్ గారు,బుట్టాయిగూడెం పంచాయతీ సెక్రటరీ, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగలక్ష్మి,గ్రామ వార్డు మెంబెర్స్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఎఫ్ గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## ఆడపిల్లలను కాపాడుదాం దేశాభివృద్ధికి తోడ్పడుదాం

షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**భూపాలపల్లి జూన్ 06 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు, జిల్లా కేంద్రంలోని ఐటీ మాస్టర్ ఇన్‌స్టిట్యూట్ మరియు భూపాలపల్లి బస్టాండ్‌లో షీ టీం ఆధ్వర్యంలో మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది విద్యార్థినులతో మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని, అపరిచితులకు వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు వేధింపులు ఎదురైనప్పుడు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. మహిళల భద్రతే షీ టీం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే విద్యార్థినులు T-safe యాప్ వినియోగించడం ద్వారా తమ ప్రయాణాలను మరింత సురక్షితంగా చేసుకోవచ్చని,




సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఆడపిల్లలకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే షీ టీం హెల్ప్‌లైన్ నంబర్ 8712658162 ను సంప్రదించాలని, సైబర్ నేరాల బారిన పడినట్లయితే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కు వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా మరియు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై విద్యార్థులు, విద్యార్థినులకు నిజ జీవిత సంఘటనలను ఉదాహరణలుగా తీసుకుని అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు తమ హక్కులు, భద్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రజా దర్బార్.. మంత్రి సీతక్క



## గుర్రంపేట లో ప్రజా దర్బార్

**భూపాలపల్లి జూన్ 06 పీపుల్స్ డైరీ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం భూపాల పల్లి మండలం గుర్రంపేట రెవెన్యూ పరిధిలోని గుర్రంపేట, రామ్ నాయక్ తండా, పెద్దాపూర్, బావుసిం గ్‌పల్లి, సుబ్బక్కపల్లి గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారా నికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఐటిడిఎ పి.ఓ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు నియోజక వర్గంలో ఇప్పటివరకు 70 గ్రామాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారు లతో సమీక్షించి నాలుగు రోజులలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్న మంత్రి తెలిపారు. ములుగు నియోజకవర్గంలో ఇప్పటికే లక్షకు పైగా పెన్షన్లు అందించామని, రాబోయే రోజుల్లో మరో రెండు నుండి మూడు లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గత రెండేళ్లలో మహిళా సంఘాలకు రూ.61 వేల కోట్ల రుణాలు అందించామని, ప్రస్తుతం రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభమై రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే మహిళా సదస్సులో 554 బస్సులను మహిళా సంఘాలకు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు సంబంధించిన రూ.600 కోట్ల వడ్డీ బకాయిలను కూడా విడుదల చేయనున్నట్లు చెప్పారు. గతంలో మహిళలు అవసరాల కోసం అధిక వడ్డీకి అప్పులు తీసుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా సులభంగా రుణాలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఐటిడిఎ ఆధ్వర్యంలో "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం ద్వారా మహిళల్లో అక్షరాస్యత పెంపొందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉండి మరణించిన మహిళల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా, రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఆసరాగా రూ.5 లక్షల బీమా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని చెప్పారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతులు పండించిన ధాన్యాన్ని ఒకటి రెండు రోజులు ఆలస్యం అయిన పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. మహిళల కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేపడుతున్నామని, మేడారం జాతర సందర్భంగా రూ.6 కోట్ల వ్యయంతో మహిళా సంఘాలకు వ్యాపారాలు ఏర్పాటు చేయగా వారు రూ.3 కోట్ల లాభాలు ఆర్జించారని వెల్లడించారు. మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రుణ సదుపాయాలు అందిస్తోందన్నారు. రామ్ నాయక్ తండా పేరు మార్పు అంశంపై గ్రామసభ తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పరిశీలించి 10 రోజుల్లో మంజూరు చేస్తామని, అవసరమైతే అదనపు ఇళ్లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. "ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం ఉండకూడదు" అనేది ముఖ్యమంత్రి లక్ష్యమని పేర్కొన్నారు. ఒంటరి మహిళలు, వృద్ధులకు తొలి విడతలోనే పెన్షన్లు మంజూరు చేస్తామని, గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రైతులు, పేదలు, కార్మికులు, కర్షకుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల అమలుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో వార్డు, గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లోని సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, పెన్షన్లు, రేషన్ కార్డులు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారని అన్నారు. ఓటరు జాబితా నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, జూలై 31వ తేదీ వరకు ప్రాథమిక ఓటరు జాబితా సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. జాబితాపై ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే ప్రజలు తెలియజేయవచ్చని, వాటిని పరిశీలించిన అనంతరం అక్టోబర్ నెలలో తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం జూన్ 12వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ పలు శాఖల జిల్లా అధికారులు, స్థానిక తహసిల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపీడీవో తరుణ్ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై యువత దూరంగా ఉండాలి

## సీసీఎస్ ఎస్సై రమేష్

- ప్రభుత్వ వైద్య కళాశాల లో అవగాహన కార్యక్రమంలో సీసీఎస్ ఎస్సై రమేష్.




**భూపాలపల్లి జూన్ 06 పీపుల్స్ డైరీ :** ప్రభుత్వ వైద్య కళాశాలలో మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో సీసీఎస్ పోలీసులు ప్రభుత్వ వైద్య కళాశాల, భూపాలపల్లిలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా మరియు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎస్ పోలీసులు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారిందని, ఉద్యోగాలు, విద్య, వివాహాల పేరుతో మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికల ద్వారా వచ్చే అనుమానాస్పద ఆఫర్లను నమ్మవద్దని, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అలాగే మాద కద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బ తీస్తుందని, ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ, సామాజిక జీవితాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతు oదని వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవ ర్చుకోవాలని, తమ స్నేహితులు కూడా ఈ దుష్ప్రవర్తనలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా డయల్-100, 8712658111 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, సీసీఎస్ పోలీసులు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి, పిల్లల రక్షణలో బాల పంచాయతీల పాత్ర కీలకం

## డీసీపీ ధార కవిత



**హసన్ పర్తి, జూన్ 6 (పీపుల్స్ డైరీ):** హసన్‌పర్తి మండలం వంగపాడు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో బాల పంచాయతీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి మరియు పిల్లల రక్షణలో బాల పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, వారి సమస్యలను వారే గుర్తించి పరిష్కార మార్గాలు సూచించేలా ఈ కార్యక్రమాలు రూపొందించబడినట్లు తెలిపారు. పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాలు మరియు స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా బాల పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నామని, పిల్లలు గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆమె సూచించారు. భవిష్యత్తులో గ్రామాభివృద్ధి, పాఠశాల అభివృద్ధి, పిల్లల సంక్షేమంలో బాల పంచాయతీల పాత్ర మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాల పంచాయతీకి ఎన్నికైన విద్యార్థులకు డీసీపీ ధార కవిత బ్యాడ్జీలు అందజేసి అభినందించారు. అలాగే బాల పంచాయతీ కార్యకలాపాల నమోదు కోసం రూపొందించిన రిజిస్టర్ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న విమెన్ సేఫ్టీ వింగ్ డీఎస్పీ ఎర్రా మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎనిమిది గ్రామాల్లో బాల పంచాయతీలను ప్రారంభించినట్లు తెలిపారు. పిల్లలు గుర్తించిన ప్రతి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని, త్వరలో జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను విస్తరించే ందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మై ఛాయిసెస్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను క్రాంతి, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జాన్ నరసింహులు, సీఐ మహేందర్, ఎస్సై రవి, సీడబ్ల్యూసీ సభ్యుడు దామోదర్, షీటీమ్ ఎస్సై స్వాతి, ఎంఈఓ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్సై సుధాకర్, ఎఫ్ఎంఎం సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, షేర్ ఎన్‌జీవో కోఆర్డినేటర్ శిరీష, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ రవి నాయక్, మన ఊరు--మనబడి కోఆర్డినేటర్ దోమ కుమార్, పోలీసు సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'గో టు విలేజ్ - మాదిగ పల్లెలకు తరలండి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన 40 రోజుల కార్యాచరణను అమలు చేయాలని పిలుపు



**హుజురాబాద్ జూన్ 6: (పీపుల్స్ డైరీ) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన 'గో టు విలేజ్ - మాదిగ పల్లెలకు తరలండి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగ పిలుపునిచ్చారు. హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీల వర్గీకరణ కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు సాగిన ఉద్యమ ఫలితంగా వర్గీకరణ సాధ్యమైందన్నారు. ఆ ఫలాలను మాదిగ జాతి యువత అందిపుచ్చుకునేలా వారిలో చైతన్యం తీసుకురావడం అవసరమని పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి జూలై 5 వరకు నిర్వహించనున్న 'గో టు విలేజ్ - మాదిగ పల్లెలకు తరలండి' కార్యక్రమంలో ఎంఆర్పీఎస్, ఎంఎస్‌పీ మరియు అనుబంధ సంఘాల నాయకులు గ్రామాల్లోకి వెళ్లి యువతను చైతన్యపరచాలని కోరారు. అలాగే గ్రామ స్థాయిలో నూతన కమిటీల నిర్మాణం చేపట్టాలని, కమిటీలు లేని గ్రామాల్లో ఎంఆర్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంఆర్పీఎస్ గద్దెలు లేని గ్రామాల్లో కొత్త గద్దెల నిర్మాణం చేపట్టి, జూలై 7న జరగనున్న ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిర్సపల్లి గ్రామ కమిటీ నాయకులు తునికి భాస్కర్ మాదిగ, కడారి శంకర్ మాదిగ, తునికి సంజీవ్ మాదిగ, తునికి సుధాకర్ మాదిగ, భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు



**హుస్నాబాద్, జూన్ 6, ( పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలోని స్కూలు ఆవరణలో వరాహ కంపెనీ ఆధ్వర్యంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వ్యవసాయంలో ఆరుతడి (ఆల్టర్నేట్ వెటింగ్ అండ్ డ్రయింగ్ – ఏ డబ్ల్యూ డి) విధానాన్ని ఎలా అమలు చేయాలి, దాని వల్ల నీటి పొదుపు, సాగు ఖర్చుల తగ్గింపు, పంట దిగుబడి మెరుగుదల వంటి ప్రయోజనాల గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే వరి సాగులో నీటి నిర్వహణ, సుస్థిర వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతల వినియోగం ద్వారా రైతులు అధిక లాభాలు పొందే మార్గాలపై చర్చించడం జరిగింది. రైతుల సందేహాలకు సమాధానాలు అందించి, ఆరుతడి విధానాన్ని తమ పొలాల్లో అమలు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొడేటి రమేష్ గారు, కూచనపల్లి మాజీ సర్పంచ్ మడప జైపాల్ రెడ్డి గారు మరియు గ్రామ రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులు ఈ కార్యక్రమంపై ఆసక్తి చూపించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించేందుకు సానుకూలంగా స్పందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్, జూన్ 6 (పీపుల్స్ డైరీ) :** నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి, పెద్దపాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, జూపాక, చెల్పూర్, రంగాపూర్, పోతిరెడ్డిపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ఆపద సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కొండంత అండ సీఎం సహాయనిధి

## లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు



**కోహెడ జూన్ 06 (పీపుల్స్ డైరీ) :** ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక కొండంత అండ నిలుస్తుందని తంగళ్లపల్లి గ్రామ సర్పంచ్ బోయిని సంపత్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు వారు అందజేశారు. వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో ఉరటనిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి సంక్షేమ పథకలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ ఎగుర్ల ఐలేష్ చుంచు సుమన్, ద్యాగల శేఖర్ ,కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం డైరెక్టర్ చిగిరి కొమురయ్య, దేవస్థానం చైర్మన్ వేముల వెంకన్న, మాజీ సర్పంచ్ బండిపెల్లి నారాయణ గౌడ్, పాము శ్రీకాంత్, గ్రామ అధ్యక్షుడు ఇటిక్యాల రాజమౌళి ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బుర్ర రవి, మహ్మద్ అబ్దుల్ రఫీ, మాజీ వార్డు సభ్యులు చామంతుల తిరుపతి, కొత్తూరు సదానందం, చొప్పరి లక్ష్మయ్య, చిట్టి కనకయ్య, తొంటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో మమ్మల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని అన్నారు.

# ఉపాధి హామీ పనిని కూలీల మాస్టర్లను పర్యవేక్షించిన సర్పంచ్ బబిత



**సైదాపూర్ జూన్ 6 ( పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లోని పెరిక పల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మనబడి మన ఊరు కార్యక్రమంలో శనివారం రోజున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను చేస్తున్న గ్రామస్తుల వద్దకు గ్రామ సర్పంచ్ పోతరాజు బబిత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలు చేస్తున్న పనులను పర్యవేక్షించి,వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోతరాజు భబిత మాట్లాడుతూ మన పిల్లలకు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన లభిస్తుందని విద్యతోపాటు మధ్యాహ్న భోజనం బ్రేక్ఫాస్ట్ ప్రభుత్వం అందిస్తున్న అందున గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో పంపించాలని తల్లిదండ్రులకు వివరిస్తూనే ....ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయిందని, కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయాన్నే పనులకు హాజరు కావాలని సూచించారు. ఎండ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,పని ప్రదేశంలో అవసరమైన నీడ,తాగునీటి సదు-పాయాలను కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. కూలీలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయులు ఉమాదేవి లక్ష్మి సౌజన్య మురళీ మనోహర్ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఉపాధి హామీ సిబ్బంది తిరుపతి,గ్రామ కూలీలు పాల్గొన్నారు

పీపుల్స్ డైరీ
కరీంనగర్
శనివారం, 4 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 96


# ప్రజా ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం

గ్రామ అధికారులు సమయపాలన పాటించాలే- సర్పంచి పోతరాజు బబిత శ్రీనివాస్



**సైదాపూర్ జూన్ 6 ( పీపుల్స్ డైరీ) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ముగింపు గ్రామసభ కార్యక్రమంలో సైదాపూర్ మండలం లోని పెరిక పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పోతరాజు బబిత అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా సాంప్రదాయ పంటలతో పాటు లాభసాటి పంటల మార్పిడి పై నూతన వ్యవసాయ విధానాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా రాబోయే వాన కాలం సీజన్ లో గ్రామ ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మధ్యాహ్న భోజనము బ్రేక్ ఫాస్ట్ తదితర వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని గ్రామస్తులను విజ్ఞప్తి చేశారు పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సైదాపూర్ వి హెచ్ పి ఎస్ అధ్యక్షులు బిక్షపతి ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు కే ఉమాదేవి ఉపాధ్యాయులు లక్ష్మి సౌజన్య మురళీ మనోహర్ పంచాయితీ కార్యదర్శి వెంకటేష్ లైన్మెన్ రాజన్న వార్డు సభ్యులు సుదర్శన్ కొమురయ్య రజిత ఏఎన్ఎం వరంద అంగన్వాడి టీచర్లు సమతా మమత ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి డీలర్ సర్జన్ సింగ్ ఆశా కార్యకర్తలు వజ్రవ్వ సుజాత వార్డు సభ్యులు, మహిళలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఐ కరుణాకర్‌కు ఘన సన్మానం

యాదవ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అభినందనలు



**హుజురాబాద్, జూన్ 6: (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఉత్తమ సేవా పతకాన్ని అందుకున్న హుజురాబాద్ టౌన్ సీఐ కరుణాకర్‌కు యాదవ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకాన్ని అందుకున్న సందర్భంగా యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ్ ఆధ్వర్యంలో సీఐ కరుణాకర్‌ను శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తూ ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తునికి సమ్మయ్య, యాదవ చైతన్య వేదిక నాయకులు లంకలపల్లి సారయ్య యాదవ్, దమ్మక్కపేట యాదవ సంఘం అధ్యక్షుడు కొడారి బజార్ యాదవ్, బరిగె కుమార్ యాదవ్, తనుగుల తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బతో మహిళా రైతు మృతి



**వీణవంక జూన్ 06( పీపుల్స్ డైరీ ) :**మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో కొమురె వనజ వయసు 45 సంవత్సరాల అనే మహిళ వ్యవసాయ కూలి పనులు ముగించుకొని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఎండ తీవ్రత వలన వడదెబ్బ తగిలి సొమ్మ చెల్లీ పడిపోవడం తో తెలుసుకున్న భర్త హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు భర్త రాజయ్య తెలిపారు.

# మృతుని కుటుంబనికి ఆర్థిక సహాయం



**రేగొండ జూన్ 06 పీపుల్స్ డైరీ :** రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వార్డ్ సభ్యురాలు భర్త కనుకుంట్ల గోపి ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందగా వారి కుటుంబనికి గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మృతుడు గోపి కుటుంబం సభ్యులకి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించరు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు. ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందిన గోపి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసే వాడని గోపి మృతి చెందడం చాలా బాధ కరంగా ఉందన్నారు. తండ్రి కొడుకులు రెండు రోజుల్లో మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, తీవ్రంగా చింతిస్తున్నారని తెలిపారు. కనుకుంట్ల గోపి కుటుంబనికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మద్ది శంకర్, ముడుతన పల్లి శంకర్, ముడుతన పల్లి శ్రీనివాస్, ముడుతన పల్లి శంకరయ్య, మద్ది సురేంద్రర్, నాగపూరి శంకరయ్య, నాగపూరి శ్రీధర్, ముడుతన పల్లి రాజు, తోట రఘు, గుర్రల రవి, కానుగంటి కర్ణాకర్, మొట్టే కుమార స్వామి, మొట్టే దేవేందర్, బుద్దె రఘు, అల్లే దేవేందర్, గటికే ప్రకాష్, మద్ది రమేష్ బాబు, మంచిపెల్లి రవి బండారి జనార్దన్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కాట్రపల్లి గ్రామసభలో ప్రజా సమస్యలపై చర్చ

- 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ'లో భాగంగా గ్రామసభ నిర్వహణ
- ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభం



**హుజురాబాద్, జూన్ 7: (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లి'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ'లిలో భాగంగా శనివారం కాట్రపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ పెరుమాండ్ల హైమా బిక్షపతి అధ్యక్షతన, స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఉప సర్పంచ్ గంగదారి బిక్షపతి సమక్షంలో జరిగిన ఈ సభకు వివిధ శాఖల అధికారులు హాజరై తమ శాఖల ప్రగతి నివేదికలను ప్రజలకు వివరించారు.గ్రామసభలో పారిశుద్ధ్య సమస్యలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, గ్రామంలోని మౌలిక సదుపాయాలపై గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేయగా, బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి రమేష్ అవగాహన కల్పించారు.

**ఈ ఏడాది నుంచే ప్రీ-ప్రైమరీ తరగతులు**

కాట్రపల్లి గ్రామానికి ఈ విద్యాసంవత్సరం నుంచే నూతనంగా ప్రీ-ప్రైమరీ పాఠశాల మంజూరైనట్లు అధికారులు ప్రకటించారు. ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమవుతాయని వెల్ల డించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి నిఖిల్ కుమార్ రైతులకు ఆధునిక సాగు విధానాలపై సూచనలు చేయగా, ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువుల పరిస్థితిపై వివరించారు. వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హైమా బిక్షపతి మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా గ్రామంలోని సమస్యలను గుర్తించి, అవసరమైన నిధులు కేటాయించి కాట్రపల్లిని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టి జానయ్య యాదవ్ అక్రమ అరెస్టుపై టీఆర్పీ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ ఫైర్




**జమ్మికుంట. జూన్ 06పీపుల్స్ డైరీ :** సూర్యాపేటలో అధికార పార్టీ అక్రమాలపై ప్రశ్నించిన బీసీ ఎస్సీ ఎస్టి మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి జానయ్య యాదవను పోలీసులు అక్రమ అరెస్టు చేయడాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి హక్కు ఉందని వజ్ర టౌన్షిప్ భూములు అక్రమ రిజిస్ట్రేషన్ లను అడ్డుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టాన్ని రక్షించాలని సబు రిజిస్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న వట్టే జానయ్య యాదవను పోలీసులు లాకెళ్లి అరెస్టు చేయడం దుర్మార్గమని ఆయన తీవ్రంగా ఖండించి ఆవేదన వ్యక్తం చేశారు ప్రశ్నించే గొంతును నొక్కేయడం అధికార బలంతో పోలీసు అండదండలతో విలువైన భూములను అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్న అధికార పార్టీ కుట్రలను పసిగట్టి వట్టే జానయ్యను అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మండిపడ్డారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య..



**చిగురుమామిడి, జూన్06(పీపుల్స్ డైరీ) :** మండలం లోని సుందరగిరి గ్రామానికి చెందిన సిలుమోజు విష్ణువర్ధన్ చారి(31) అనే యువకుడు తాను చేసే వెల్డింగ్ వర్క్ షాప్ లోనే శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తెలిపారు. మృతుడు విష్ణు గత కొన్ని సంవత్సరా లుగా సుందరగిరిలోని హెచ్ పి పెట్రోల్ పంపు ఎదురుగా అయ్యప్ప వెల్డింగ్,ఇంజనీరింగ్ వర్క్స్ షాప్ ను ప్రారంభించి నడిపిస్తున్నాడు. ఇటీవల షాపు నడవకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఏం చేయలేక అదే షాప్ లో రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి సోదరుడు సిలుమోజు రాజకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతుడికి ఇంకా వివాహం కాలేదని,గత పది సంవత్సరాల క్రితం తండ్రి చనిపోవడంతో వెల్డింగ్ షాప్ నిర్వహిస్తూ జీవిస్తున్నారు.వెల్డింగ్ వర్క్స్ లో సుందరగిరితోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుంచి మంచి పేరు సంపాదించుకున్న యువకుడు విష్ణు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు,స్నేహితులు, శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడి తల్లి రోదించిన తీరు పలువురుని కంటతడి పెట్టించింది.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి పోలీస్ లకు సమాచారం అందించడంతో హెడ్ కానిస్టేబుల్ అనసూయ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# ఇటుక బట్టీలకు చెరువు మట్టి తరలింపు.. వారం రోజులుగా చెరువుల్లో అక్రమ తవ్వకాలు!

- సుమారు 1500లకు పైగా ట్రిప్పుల మట్టి మాయం
- రూ. 30 లక్షల విలువైన ప్రజాధనం అక్రమార్కుల పాలు
- అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా వెల్లువెత్తుతున్న విమర్శలు

**జూన్ 06 (పీపుల్స్ డైరీ ) :** శంకరపట్నం మండలంలో



ఇటుక బట్టీల మాఫియా చెలరేగిపోతోంది. రాజకీయ నాయకుల ప్రోద్బలం, అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని లక్షలాది రూపాయల విలువైన చెరువు మట్టిని అక్రమంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని చెరువుల నుండి కొన్నేళ్లుగా వేసవికాలంలో వేలాది ట్రిప్పుల చెరువు మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**రాత్రి సమయాల్లో యథేచ్ఛగా మట్టి తరలింపు**

గత వారం రోజులుగా శంకరపట్నంలో రాత్రి వేళల్లో జేసీబీలతో మట్టిని తవ్వుతూ, ట్రాక్టర్ల ద్వారా మొలంగూర్ క్రాస్ మీదుగా దొంగచాటుగా తరలిస్తున్నారు. రాత్రి 9 గంటల నుండి తెల్లవారుజామున 6 గంటల వరకు సుమారు 1500 నుండి 2000 ట్రిప్పుల మట్టిని తరలించినట్లు సమాచారం. మార్కెట్లో ఒక్కో ట్రాక్టర్ మట్టి ధర రూ. 1500 నుండి రూ. 2000 వరకు పలుకుతుం డటంతో, కేవలం వారం రోజుల్లోనే సుమారు రూ. 30 లక్షల విలువైన ప్రజాధనం అక్రమార్కుల పాలైంది.

**నీటిని తొలగించి మరీ తవ్వకాలు**

గతేడాది సదరు అక్రమార్కులు చెరువులో మట్టి తవ్వకాలకు ప్రయత్నించగా, నీరు ఎక్కువగా ఉండటంతో వీలుపడలేదు. దీంతో ఈ ఏడాది తూముల ద్వారా నీటిని పూర్తిగా తొలగించి, మూడు రోజులపాటు మట్టిని తవ్వి పెద్ద గుట్టలుగా డంపింగ్ చేశారు. ఆ మట్టిని ఇప్పుడు



గుట్టుచప్పుడు కాకుండా పక్కనే కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు -- స్థానికుల ఆగ్రహం**

ఈ దోపిడీపై గ్రామస్థులు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పైగా, ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రతిసారీ ఆ సమాచారం అక్రమార్కులకు ముందే చేరిపోతోందని, దీంతో వారు ఫిర్యాదుదారులతో గొడవలకు దిగుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు మామూళ్లు అందుతుండడం వల్లే చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.డిమాండ్: ఇంత పెద్ద మొత్తంలో మట్టి తవ్వకాలకు ఎవరు అనుమతి ఇచ్చారో తేల్చాలని, ఈ అక్రమ తవ్వకాలకు బాధ్యులైన ఎంతటి వారినైనా సరే గుర్తించి, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు

# వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: సీపీఎం నాయకులు బంగారు నర్సింగరావు

- హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఆరోగ్య--ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలి



**మేడ్చల్ కీసర, జూన్ 6(పీపుల్స్ డైరీ):** వరి ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి రైతులు, హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కీసర రైతు వేదిక గ్రామ ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన, రైతులు మరియు హమాలీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారి నరహరిని కలిసి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే 40 వేల గోనె సంచులను రైతులకు పంపిణీ చేశామని, వాటిలో 25 వేల సంచులు మాత్రమే తిరిగి కొనుగోలు కేంద్రానికి చేరాయని, మిగిలినవి రైతుల వద్ద ఉన్నాయని చెప్పారు. మిల్లర్ల జాప్యం వల్ల కొంతమంది రైతులకు ఇబ్బందులు ఎదు-రవుతున్న విషయం వాస్తవమేనని, దానిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం బంగారు నర్సింగరావు మాట్లాడుతూ ఈ ఏడాది వరి సాగు విస్తీర్ణం, దిగుబడులు గణనీయంగా పెరిగినప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గోనె సంచులు, లారీలు, ఇతర మౌలిక వసతుల కొరత కారణంగా రైతులు తమ ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చి 20 రోజుల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొం దన్నారు. అదేవిధంగా 45 డిగ్రీల తీవ్ర ఎండల్లో హమాలీ కార్మికులు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సంక్షేమంపై దృష్టి సారించడం లేదన్నారు. హమాలీ కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసి ఆరోగ్య బీమా, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. వరి ధాన్యాన్ని బి-గ్రేడ్‌గా మిల్లులకు పంపుతున్నప్పటికీ తాలు ఎక్కువగా ఉన్నాయనే పేరుతో రైస్ మిల్లర్లు అధిక కటింగులు విధిస్తున్నారని ఆరోపించారు. రైతులకు నష్టం కలిగించే ఈ విధానాన్ని అరికట్టేందుకు అధికారులు మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వాసవి క్లబ్స్ ద్వారా రూ.60 కోట్ల సేవా కార్యక్రమాలు

## వాసవిక్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు సిద్దా వెంకట సూర్యప్రకాష్ రావు



**మట్టెవాడ, జూన్ 06 (పీపుల్స్ డైరీ):** దేశంలోనే అతి పెద్ద సేవా సంస్థ అయిన వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా ఈ ఏడాది రూ.60 కోట్ల సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహించాలనే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నట్లు వాసవిక్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు సిద్దా వెంకట సూర్యప్రకాష్ రావు వెల్లడించారు. శనివారం వాసవిక్లబ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విజిట్" కార్యక్రమంలో భాగంగా వరంగల్ ఆయన పలు సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దా సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని, లక్ష మందితో వైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉండి అన్ని వర్గాల వారికి సేవలు అందించే సంస్థ ఒక్క వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. వాసవిక్లబ్ వరంగల్ అధ్యక్షుడు పల్లెర్ల వీరన్న మాట్లాడుతూ ఐఎన్.పి విజిట్ కార్యక్రమంలో భాగంగా క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు, విరాళాలు అందించినట్లు వివరించారు. భద్రకాళి దేవాలయానికి 1 అల్మారా, మహాలక్ష్మి ఆలయానికి 6 అల్మారాలు, అలాగే వాసవి భవనంలో ఒక హుండీ మరొక అల్మారాను బహుకరించడం జరిగిందన్నారు. ములుగు రోడ్డులోని స్వయంకృషి వృద్ధాశ్రమానికి ఒక వాటర్ డిస్పెన్సర్, ప్రాంతీయ కంటి ఆసుపత్రికి 50 ప్లాస్టిక్ కుర్చీలను విరాళంగా అందచేశామన్నారు. 10వ తరగతి, ఇంటర్ మెరిట్ విద్యార్థులకు సత్కారం, దేశానికి సేవ చేసిన ఐదుగురు విశ్రాంత సైనికులను క్లబ్ పక్షాన సన్మానించామన్నారు. అదేవిధంగా పేద ప్రజలకు పెన్షన్ల పంపిణీ, నిరుపేద మహిళలకు చీరల పంపిణీతో పాటు అనేక సేవా కార్యక్రమాలను ఐఎన్.పి సిద్దా సూర్యప్రకాష్ రావు చేతుల మీదుగా పూర్తి చేసినట్లు వీరన్న వివరించారు. అంతకుముందు ఉదయం 8:30 గంటలకు వాసవిమాత దేవాలయం, శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాన్నీ ఐఎన్.పి సిద్దా సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, జిల్లా గవర్నర్ మంచాల విజయ్ కుమార్, గుముడవెల్లి సత్యనారాయణ, ఆర్.సి డాక్టర్ సోమ శ్రీధర్, వేమిశెట్టి కిషోర్, క్లబ్ ప్రెసిడెంట్ పల్లెర్ల వీరన్న, బొడ్ల మోహన్, సంద్రు శ్రీకాంత్, గాదె వాసుదేవ్, టి.వాసుదేవులు, ఎలిశాల ఆనంద్, శ్రీరాం రవీందర్, కమటాల భాస్కర్, పాలారపు కృష్ణమూర్తి, గుముడవెల్లి సురేష్, ఐతా గోపి, గుండా సంతోష్, వి.నాగేశ్వర్ రావు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలలను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రధాన ఉద్దేశం



ఖమ్మం, జూన్ 6 (పీపుల్స్ డైరీ) : నేటి బాలలే రేపటి నాయకులని, మంచి లక్ష్యాలు ఏర్పర్చుకొని కృషి చేస్తే ఏ రంగంలో అయిన విజయాలు సాధించ వచ్చని ఉమెన్ సేఫ్టీవింగ్ సిఐడి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శని వారం ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లపాడు నందుగల సిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏహెచ్ టియు వారి ఆధ్వ ర్యంలో నిర్వహించిన బాలపంచా యతీ కార్యక్రమానికి బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారత రాణి తో కలిసి ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. బాలల ఆలోచనలు, అభిప్రాయాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని, చిన్నప్ప టి నుంచే నాయకత్వ లక్షణాలు, సామా జిక బాధ్యత, క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించగలరని అన్నారు. బాల పంచాయతీలు విద్యార్థుల్లో సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు సూచించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా ఎంతో ముఖ్యమని విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టిసారించాలని సూచించారు. అనంతరం ఎస్సై రాజారామ్ మాట్లాడుతూ... పిల్లల ఆలోచనల్లోనే సమాజ భవిష్యత్తు దాగి ఉందన్నారు. పాఠశాల స్థాయి నుంచే ప్రజాస్వామ్య విలువలను అలవర్చుకోవాలని విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలదుష్ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల పంచాయతీ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సామాజిక స్పృహను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమం నందు భరోసా ఎస్సై షాహినా, ఏహెచ్ టియు భాస్కర్, స్థానిక సర్పంచులు శ్రావణి మహేష్ ఏఐడీఎస్జీవో కోఆర్డినేటర్ కే.శ్రీనివాస్ వి.రాజేష్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ కే.సుజాత ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామ సభలతో సమస్యలకు శాశ్వత పరిష్కారం

- భూపాలపల్లి ఆర్డీవో హరికృష్ణ.
- ప్రభుత్వ బడిలో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు
- పంట వ్యర్థాల దహనంతో భూసారం కోల్పోతుంది



గణపురం, జూన్ 6 (పీపుల్స్ డైరీ) : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతమైన పరిష్కారం చూపించడమే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభల ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు. శనివారం గణపురం మండలంలోని నగరంపల్లి, అప్పయ్యపల్లి, సీతారాంపురం, కొండాపురం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ప్రజల అవసరాలు, సమస్యలు, అభ్యర్థనలను నేరుగా నమోదు చేసి సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, విద్య, వ్యవసాయం, తాగునీరు, మౌలిక వసతుల అంశాలపై గ్రామ సభల్లో చర్చలు జరిపి ప్రజలకు స్పష్టత కల్పిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నప్పటికీ భూములపై హక్కు పత్రాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్న భూములకు అర్హులైన రైతులకు పట్టాలు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. రైతులు సాగు భూముల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని భరోసా ఇచ్చారు. గ్రామ సభల్లో ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రాధాన్య క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో హరికృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, డిటి భాస్కర్, ఏవో దేశబోయిన ఐలయ్య, ఎస్ఐ అశోక్, సర్పంచ్ లు కొడారి హైమావతి ధనంజయ్, ఎలుకపల్లి రమేష్, తోట రాకేష్, మద్దెల విజయ అశోక్, పంచాయతీ కార్యదర్శులు నాగమణి, రమేష్, రాకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్‌కు తూట్లు..

- జయపురం గ్రామసభపై విమర్శలు
- దళిత వార్డు సభ్యుడికి అవమానం జరిగిందని ఆరోపణలు
- ప్రజల సమస్యలకు అవకాశం ఇవ్వలేదని గ్రామస్థుల ఆవేదన
- సర్పంచ్, అధికారుల తీరుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**నర్సింహులపేట, జూన్ 6 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం జయపురం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ప్రోటోకాల్ నిబంధనలు పాటించలేదని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. గ్రామసభ సందర్భంగా వార్డు సభ్యులను వేదికపైకి ఆహ్వానించకుండా కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా దళిత వార్డు సభ్యుడికి తగిన గౌరవం ఇవ్వకుండా వ్యవహరించారని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామపంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యలను గ్రామసభలో ప్రస్తావించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నప్పటికీ, వారికి తగిన సమయం ఇవ్వకుండా సమావేశాన్ని త్వరితగతిన ముగించారని విమర్శించారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై చర్చ జరగాల్సిన గ్రామసభ కేవలం తూతూమంత్రంగా నిర్వహించబడిందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామసభలకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామసభ నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన సర్పంచ్‌తో పాటు సంబంధిత అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. జయపురం గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.





# సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్

**నర్సింహులపేట, జూన్ 6 ( పీపుల్స్ డైరీ):** రైతులు వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ ఉత్పాదకతను పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్ సూచించారు. మండలంలోని జయపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిలుగు (పచ్చిరొట్ట) విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా భూమిలో సేంద్రియ కార్బన్ శాతం పెరిగి భూసార శక్తి మెరుగుపడుతుందని తెలిపారు. పూత దశలో పంటను భూమిలో కలపడం వల్ల నేలకు అవసరమైన పోషకాలు అందడంతో పాటు రసాయన ఎరువుల వినియోగం కూడా తగ్గుతుందని వివరించారు. రైతులు సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధికా, వ్యవసాయ విస్తరణ అధికారులు కల్యాణి, మౌనిక, జయపురం సర్పంచ్ రేణుక అశోక్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే జీఎస్సార్

### పరకాల-సాధనపల్లి రూట్‌లో వెళ్ళే బస్సు సర్వీసు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



**శాయంపేట,జూన్ 6,(పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరకాల డిపోకు చెందిన ఆర్.టి.సి బస్సును పరకాల నుండి సాధనపల్లి వయా మందారిపేట,శాయంపేట, ప్రగతి సింగారం,నూర్జహాన్ పల్లి,కాట్రపల్లి మీదుగా నడిచే కొత్త బస్సు సర్వీసును డిపో మేనేజర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మందారిపేట, శాయంపేట, ప్రగతి సింగారం, నూర్జహాన్ పల్లి, కాట్రపల్లి, సాధనపల్లి గ్రామాల ప్రజలు చాలా కాలంగా బస్సు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నారని, వారి విజ్ఞప్తి మేరకు ఈ బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.ఈ బస్సు సర్వీసు ప్రారంభం ద్వారా విద్యార్థులు,ఉద్యోగులు, రైతులు,వ్యాపారులు, సాధారణ ప్రయాణికులకు రవాణా సౌకర్యం మరింత సులభ తరం అవుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్లు,తాగునీరు, విద్యుత్‌తో పాటు రవాణా సదుపాయాలు కూడా కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆర్.టి.సి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు



**ఖమ్మం, జూన్ 06 (పీపుల్స్ డైరీ) :** జూన్ 8న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసి నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. జిల్లా అధికారులు సోమవారం నిర్వహిం చు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొననున్నందున జూన్ 8న నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కోహెడకు తరలి వెళ్లిన ఏఎంసీ పాలకవర్గం



**ఏన్కూరు, జూన్ 06, పీపుల్స్ డైరీ:** రంగారెడ్డి జిల్లా కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించబోతున్న పండ్ల మార్కెట్ కార్యక్రమానికి ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గం సభ్యులు, అధికారులు, సిబ్బంది, బస్సులో తరలి వెళ్లారు, పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తున్నందున జిల్లాలోని ఏఎంసీ పాలకవర్గాలు, అధికారులు, సిబ్బంది, బస్సుల్లో తరలి వెళ్లారు. ఏన్కూర్ లో ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ లచ్చిరాం నాయక్ జెండా ఊపి ప్రారంభించారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టండి



**ఏన్కూరు, జూన్ 06, పీపుల్స్ డైరీ:** ఏలినినో ప్రభావము కారణంగా వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య. కోరారు. మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ.. కంది,పెసర, మినుములు, జొన్నల వంటి పప్పు దినుసులు పంటలు వేసుకోవాలని ఆయన సూచించారు. నానో యూరియా, నానో డిఏపి, మందులను రైతులు విరివిరిగా వాడాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న వర్షాలకు రైతులు తొందరపడి పత్తి విత్తనాలు వేయకూడదన్నారు. పంట అవశేషాలను కాల్చితే 5000 నుండి 25 వేల వరకు జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యశ్రీ, ఏవో నరసింహారావు, సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ నామా వెంకయ్య, సెక్రటరీ ఖాదర్ మియా, ఆర్ ఐ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

## ప్రపంచ పర్యావరణ దినత్సోవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ

**పీపుల్స్‌డైరీ-హనుమకొండ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కుడా మాజీ చైర్మెన్, ఓబీసీ చైర్మెన్, మాస్టర్జీ విద్యా సంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రాంనగర్‌లోని ఓబీసీ కార్యాలయం దగ్గర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరులు తమ పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో కనీసం ఒక్క చెట్టైనా నాటితే దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో చెట్లు పెరిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ రిటైర్డ్ ప్రొఫెసర్, ఓబీసీ సెక్రటరీ గడ్డం భాస్కర్ గారు, సీనియర్ పాత్రికేయులు గడ్డం కేశవమూర్తి గారు, ధర్మసేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శ్రీకాంత్ గారు, చక్రపాణి గారు తదితరులు పాల్గొన్నారు.



# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, జూన్ 6 (పీపుల్స్ డైరీ) :** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈవిఎం, వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి మాట్లాడుతూ... ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు

ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపి, సిపిఐ(ఎం), ఐ.ఎన్.సి., తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు ఎస్.సుబ్బారావు, వి. రామయ్య, ఎల్.సతీష్ బాబు, వి.రాజేష్, ఎన్.వీర బాబు, ఏ.గోపాల్, పాలడుగు టి.ఆర్.కృష్ణ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం



**ఏన్కూరు, జూన్ 06, పీపుల్స్ డైరీ:** ఏన్కూరు, టిఎల్ పేట గ్రామాలలో ని విత్తన దుకాణాలను శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ చేసింది. విత్తన రిజిస్టర్ లను, స్టాక్ బోర్డులను, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. దుకాణాలలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద రైతులు పత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని, పంట చేతికొచ్చే వరకు రైతులు రసీదులను దగ్గర ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో నరసింహారావు, టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు, అధికారులు, పాల్గొన్నారు.

# వానాకాలం రైతు భరోసా నిధులు జమ చేయాలి



**చిట్యాల, జూన్ 6(పీపుల్స్ డైరీ) :** వానా కాలానికి సంబంధించిన రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లలో నేరుగా జమ చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ గత సంవత్సరం యాసింగ్ పంటకు సంబంధించిన రైతు భరోసా డబ్బులు కేవలం రెండెకరాల వరకు మాత్రమే జమ చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ జూన్ నెలలో వానాకాలం మొదలైంది కాబట్టి రైతన్నలు దుక్కులు దున్ని విత్తనాలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి రైతుల అకౌంట్లలో దఫాల వారీగా కాకుండా ఒకేసారి రైతు భరోసా డబ్బులు జమ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

# చిన్న వడ్డేపల్లి చెరువు అభివృద్ధి పనులు త్వరితగతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**మట్టెవాడ, జూన్ 6 (పీపుల్స్ డైరీ):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్‌లో ఉన్న దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువును జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అమృత్ పథకం కింద చేపడుతున్న చెరువు అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. చెరువు కట్ట (బండ్) బలోపేతం, విస్తరణ, పనులతో పాటు జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చెరువుకు సంబంధించిన అన్ని పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బండ్ వెడల్పు, బలోపేత పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా వినాయక నిమజ్జనాల సందర్భంగా భక్తులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేందుకు చెరువు పక్కన సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్, బల్దియా ఈఈ సంతోష్ బాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఈ ముజమ్మిల్, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## పోతన-హంటర్ రోడ్ మార్గం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి!

మట్టెవాడ, (పీపుల్స్ డైరీ): వరంగల్ నగరంలోని పోతన సర్కిల్ నుంచి హంటర్ రోడ్ సర్కిల్ వరకు ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న రహదారి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శనివారం సంబంధిత ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్ బాజ్పాయి మణిద్వీప గార్డెన్ వద్ద కల్వర్టుల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పూర్తయిన నేపథ్యంలో మిగిలిన డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా ముగించాలని సూచించారు. అనంతరం పోతన ఎక్స్‌రోడ్ నుంచి హంటర్ రోడ్ ఎక్స్‌రోడ్ వరకు సుమారు 1.6 కిలోమీటర్ల మేర చేపట్టనున్న రహదారి నిర్మాణంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ నిర్దేశిత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఈ పరిశీలనలో ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఈ దేవిక చౌహాన్, ఏఈలు హరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# కేసముద్రం మునిసిపాలిటీ 15, 16 వార్డుల పరిధిలో కార్డన్ సెర్చ్

## 200 లీటర్ల గుడుంబా పట్టివేత





కేసముద్రం జూన్ 6 (పీపుల్స్ డైరి ) మహబూబాబాద్ జిల్లా పోలీసు అధికారి శబరిష్. పి, భారత పోలీసు సేవ ఉత్తర్వుల ప్రకారం జిల్లాను గంజాయి, గుడుంబా రహితంగా మార్చే కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ ఉప విభాగ పోలీసు అధికారి ఎన్. తిరుపతి రావు ఆధ్వర్యంలో, వృత్త పోలీసు అధికారి కేసముద్రం వై. సత్యనారాయణ, వృత్త ఉప పోలీసు అధికారులు క్రాంతి కిరణ్, కరుణాకర్, నరేష్ మరియు వృత్త సిబ్బంది కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని 15, 16 వార్డులలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈరోజు తనిఖీలలో ముఖ్యంగా గంజాయి వినియోగదారులను, రవాణా చేసేవారిని, గుడుంబా తయారు చేసేవారిని, నల్ల బెల్లం విక్రయించేవారిని లక్ష్యంగా చేసుకుని తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో 200 లీటర్ల గుడుంబా, 2 క్వింటాళ్ల నల్ల బెల్లం, 24 లీటర్ల విదేశీ మద్యం, 4000 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకుని వాటిని తయారు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు.

కేసముద్రం వృత్త పరిధిలో గంజాయి, గుడుంబా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వృత్త పోలీసు అధికారి హెచ్చరించారు. అక్రమ సంపాదన కోసం ఇతరుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదన్నారు. గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే 8712656999 నంబరుకు ఫోను చేసి తెలియజేస్తే సమాచారం ఇచ్చిన వారికి 5000 రూపాయల బహుమతి ఇస్తారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

# గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

**చిట్యాల, జూన్ 6(పీపుల్స్ డైరీ) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఎలేటి రామయ్యపల్లి నవాబుపేట చింతకుంట రామయ్య పల్లి కైలాపూర్ రామచంద్రపురం బావుసింగ్ పల్లి కొత్తపేట గ్రామపంచాయతీలలో గ్రామ సర్పంచుల అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు.



ఆయా గ్రామ సభల్లో అధికారులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని ప్రణాళిక బద్ధమైన పాలన మౌలిక సదుపాయాల కల్పన ముఖ్యం అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. వర్షాకాల సన్నద్ధత సురక్షిత తాగునీరు ఘన వ్యర్థాల నిర్వహణ జల సంరక్షణ మన సంరక్షణ మొక్కల పెంపకం వన మహోత్సవం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వరద నిర్వహణ భద్రత తదితర అంశాలపై అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ తాసిల్దార్ వసంత్ కుమార్ సీఐ మల్లేష్ ఎస్సై పోచంపల్లి సతీష్ ఈశ్వరయ్య హేమ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఎంపీఓ రామకృష్ణ సర్పంచులు కొడారి అశోక్ పర్లపెల్లి రవి మటిక సుజాత కొడారి ఓదెలు గాజే హేమ ఎర్రబెల్లి రాజేశ్వరరావు పద్మ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# 43 ఏళ్ల సేవలకు ఘన సన్మానం

- పోస్ట్‌మెన్ సోమశేఖర్ కు వీడ్కోలు

**గణపురం, జూన్ 6 (పీపుల్స్ డైరీ) :** తపాలా శాఖలో 43 సంవత్సరాల పాటు పోస్ట్‌మెన్‌గా సేవలందించిన సోమశేఖర్ సేవలు మరువలేనివని సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని సోమశేఖర్ దంపతులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ, సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించిన సోమశేఖర్ ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగు జగదీశ్వర్, భూపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# 'అడ్డగోలు' దోపిడీ..

- ప్రైవేట్ స్కూళ్ల దగా, విద్యాశాఖ నిర్లక్ష్యం....
- చదువులమ్మ నీడలో కమీషన్ల కక్కుర్తి.. 'పుస్తకాల' పేరిట పేద తల్లిదండ్రుల రక్తం తాగుతున్న వైనం!
- ఏజన్సీ గుండెల్లో ప్రైవేట్ 'మాఫియా' శూలం..

**(ఇల్లందు) భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 పీపుల్స్ (డైరీ)**

విద్యను పవిత్రంగా భావించే దేశంలో, ప్రైవేట్ విద్యాసంస్థలు దాన్ని ఒక 'మాఫియా' లాగా మార్చేశాయి. ఫీజుల పేరిట ఇప్పటికే తల్లిదండ్రుల చర్మం వలుస్తున్న ఈ విద్యా వ్యాపార శకునిలు.. ఇప్పుడు 'పాఠ్యపుస్తకాల బేరాలు' అంటూ నడిరోడ్డుపై నిలువు దోపిడీకి తెరలేపారు. ముఖ్యంగా ఏజన్సీ, వెనుకబడిన ప్రాంతాల పేద తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతూ, కోట్ల రూపాయల దందాతో రక్తం తాగుతున్నారు. చదువును పేదవాడికి 'అందని ద్రాక్ష'గా మారుస్తూ అక్షరాలా అన్యాయానికి ఒడిగడుతున్నారు.

**స్కూలు ప్రాంగణంలో 'దోపిడీ దుకాణం'.. తలవంచాల్సిందేనా?**

పట్టణంలోని సదరు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం చట్టాలను, నైతికతను పాతరేసింది. ఏకంగా స్కూల్ ఆవరణలోనే పుస్తకాల అంగడి తెరిచి, ముద్రణ వ్యయానికి, మార్కెట్ రేట్లకు నక్కకూ నాగలోకానికున్నంత తేడాతో ధరలు నిర్ణయించి 'ఇష్టారాజ్యం' నడుపుతోంది.

**'మా దగ్గరే కొనాలి.. లేదంటే గెంటేస్తాం!"**

బయట మార్కెట్‌లో తక్కువ ధరకు దొరికే పుస్తకాలను కొనుక్కుంటామంటే ఈ విద్యా వ్యాపారుల అహంకారం అడ్డొస్తోంది. "మేము చెప్పే సిలబస్ బయట దొరకదు.. మా దగ్గర కొంటేనే సీటు, లేదంటే లేదు" అంటూ నిస్సహాయులైన తల్లిదండ్రులను బ్లాక్‌మెయిల్ చేస్తూ పుస్తకాలను అంటగడుతున్నారు. ఇది విద్యాబోధనా? లేక వ్యవస్థీకృత నేరమా? అని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు.

**పన్నుల దొంగతనం.. ప్రభుత్వ ఆదాయానికి 'గండి'!**

ఈ దోపిడీ వెనుక ఉన్న నల్లధనం సామ్రాజ్యం అంతా ఇంతా కాదు. పుస్తకాలు కొన్నందుకు పక్కా జిఎస్‌టి బిల్లు అడిగితే, ఈ దొంగ బుక్ స్టాల్ నిర్వాహకులు తెల్లకాగితాల పై లెక్కరాసి చూపెడుతున్నారు. నోట్ బుక్స్‌కు మాత్రమే అరకొర బిల్లులు వేస్తూ.. అసలు పాఠ్యపుస్తకాల విక్రయాలను ప్రభుత్వ రికార్డుల్లోకి ఎక్కించకుండా తొక్కిపెడుతున్నారు.

ఒకవైపు డిజిటల్ పేమెంట్లు, బిల్లులు అని ప్రభుత్వం గొంతు చించుకుంటున్నా.. ఈ స్కూల్ కమీషన్ల మాయాజాలంలో కోట్ల రూపాయల పన్నుల దొంగతనం యథేచ్ఛగా సాగిపోతోంది. ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తూ, కమీషన్ల కోసం కక్కుర్తి పడుతున్న స్కూల్ యాజమాన్యాల తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

**కళ్లుండి చూడని విద్యాశాఖ.. నిత్యకల్యాణం పచ్చతోరణం!**

ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం ఏమీ ఎరగనట్టు నిద్రనటిస్తున్నారు. ఈ ప్రైవేటు పాఠశాలల దేవుళ్లకు, అధికారులకు మధ్య ఉన్న 'అవినీతి బంధం' వల్లే వీరు కన్నెత్తి కూడా చూడటం లేదనే అనుమానాలు బలపడుతున్నాయి. అధికారుల అండదండలు ఉండబట్టే బుక్ స్టాల్ యజమానులకు, ప్రైవేట్ స్కూళ్లకు 'నిత్యకల్యాణం పచ్చతోరణం'లా దోపిడీ సాగుతోంది.

తల్లిదండ్రుల ఆవేదన, పేద విద్యార్థుల కన్నీళ్లు ఈ ఏసి రూముల్లో కూర్చునే అధికారులకు వినిపించడం లేదా? ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని ఈ దోపిడీ బుక్ స్టాళ్లపై, ప్రైవేట్ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, సీజ్ చేయకపోతే తల్లిదండ్రుల ఆగ్రహానికి విద్యాశాఖ కార్యాలయాలు ముట్టడి కావడం ఖాయంగా కనిపిస్తోంది.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com